# శాఖాపర లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





2 లో..

సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 16, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# కొరవడిన ముందుచూపు

## -జెన్కో కు కోట్లలో నష్టం



5 లో..

**పాల్వంచ్, సూర్య(మేజర్ న్యూస్-** విద్యుత్ ఉత్పత్తిలో జాతీయస్థాయి లో గుర్తింపు పొందిన తెలంగాణ జనరేషన్ కార్పొరేషన్ కు ముందుచూపు కొరవడింది. దీంతో కోట్లాది రూపాయల డబ్బును వృధా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తిలో జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన పాల్వంచ లోని కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్ 7వ దశకు అనుబంధంగా రూ 31 కోట్ల వ్య యంతో బూడిద చెరువు ఎత్తు పెంచుతూ సంస్థకు భారీ నష్టాన్ని మూట కట్టుకుం టుంది.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- జిల్లా ఎస్పి రోహిత్ రాజు



5 లో..

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. టిఎన్ జివో, జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రీడాపోటీలు ఖేలో భద్రాద్రి పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గురువారం ప్రకాశం స్టేడియంలో జరిగిన ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పి రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# కెటిపిసి - 2 విస్తరణ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధ్యక్షతన నిర్వహణ
- ఎవరికీ ఏ నష్టం ఉండదని అధికారులు.. నష్టమే అని ప్రజలు
- మొత్తానికి ప్రజాభిప్రాయానికి ఆమోదం తెలిపిన కలెక్టర్



5 లో..

# కే.ఎల్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు



5 లో..

# అనుమతి లేకుండా ఇసుక రవాణా...

## మూడు టిప్పర్ల పట్టివేత



2 లో..

# పేదోడి బియ్యాన్ని మింగేస్తున్న బకాసురులు

- అడ్డగోలుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా
- తెలంగాణ టూ ఆంధ్ర, వయా టూవీలర్,ఆటో,బడా దోస్త్, లారీ
- గల్లీకో వ్యాపారి, అందరికి సుపారీ..
- కళ్ళుండి చూడలేకున్న అధికారులు
- అనుమానాలు రేకెత్తిస్తున్న అధికారుల తీరు.
- మమ్మల్ని అడ్డుకునేది ఎవరు? స్మగ్లర్ల సవాల్

2 లో..




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పేదల బియ్యాన్ని..బియ్యం భకాసురులు రాత్రి, పగలు తేడా లేకుండా దర్జాగా దారి మళ్ళిస్తున్నారు. రేషన్ బియ్యం ఆంధ్ర రాష్ట్రానికి అక్రమ రవాణా చేస్తూ రేషన్ బియ్యం దందాను యదేచ్ఛగా కొనసాగిస్తూ లక్షలు వెనకేసుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు. తెలంగాణలో పేదలకు అందాల్సిన బియ్యాన్ని కొందరు డీలర్లు, అధికారులతో కుమ్మక్కై అమ్ముకుంటుండగా,పేదలు దొడ్డు బియ్యం తినలేక ఉచితంగా వచ్చిన వాటిని నామమాత్రపు ధరకు అమ్మి వచ్చిన వాటితో సన్నబియ్యం తెచ్చుకుంటున్నారు. తెలంగాణలో అక్రమంగా కొనుగోలు చేసిన బియ్యాన్ని దళారులు ద్విచక్ర వాహనాలు, ఆటో, డి.సి.ఎం, లారీ, టాటా ఏసీ, బడా దోస్త్ తదితర వాటితో ఆంధ్రాకు చేరవేస్తూ, లక్షలు పోగేసుకుంటున్నారని ప్రజలంటున్నారు.

# పేదోడి బియ్యాన్ని మింగేస్తున్న బకాసురులు

రాత్రి, పగలనే తేడా లేకుండా పేదల బియ్యం దారి మళ్ళీ దొడ్డి దారిన తరలిపోతూ అందరికి కనిపిస్తున్నా అధికారులకు కనిపించకపోవటం మాత్రం పలు అనుమానాలు రేకెత్తిస్తుందని మేదావులు అభిప్రాయ పడుతున్నారు. పెనుబల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతూ యదేశ్చగా కొనసాగుతుందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**నిరుపేద కడుపు నింపేందుకు**

నిరుపేదల కడుపు నింపాలని ఏ ఒక్క నిరుపేద ఒక్కపూట కూడా ఆకలితో అలమటించ కూడదనే దృడ సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డు కలిగిన పేదలకు కిలో రెండు, ఒక రూపాయలకు బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా అందించాయి. కోవిడ్ మహమ్మారికి పేదల బతుకులు చిద్రం కాకుండా ఆదుకోవాలనే సంకల్పంతో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఉచితంగా బియ్యాన్ని సరఫరా చేస్తూ పేదల కడుపు నింపుతుంది. ఉచితంగా అందుతున్న బియ్యంపై కన్నేసిన అక్రమార్కులు పేదలకు చిల్లర డబ్బులు ఎరగా చూపి వారి నోటి కాడ కూడు లాక్కుని కేజీ రూ.25 నుండి రూ.29కి అమ్మి భారీగా సొమ్ము చేసుకుంటున్నారని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.

పెనుబల్లి మండలంలోని టేకులపల్లి, వియ్యం బంజర, పెనుబల్లి, మండల పాడు, లంకపల్లి, లంక సాగర్,అడవి మల్లెల, మర్లకుంట, ముత్తగూడెం, తాళ్ళపెంట తదితర గ్రామాల నుండి రేషన్ బియ్యం పక్కదారి పట్టి అంద్ర రాష్ట్రానికి టీవిగా తరలిపోతుందన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. రేషన్ బియ్యం దందా రేషన్ షాపుల వద్ద నుండే ప్రారంభం అవుతుందని రేషన్ షాపులోని మిగిలిన బియ్యాన్ని కొందరు డీలర్లు స్మగ్లర్లకు అమ్ముకొని సొమ్ము చేసుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ షాపులవద్ద దళారులు పేదల నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని నిర్మానుష, రహస్య ప్రదేశాల్లో డంప్ చేసిన అనంతరం ఆంధ్రా నుండి వచ్చే రేషన్ మాఫియా అదును చూసుకొని రంగంలోకి దిగి నిల్వచేసిన బియ్యాన్ని భారీ వాహనాల్లో తరలిస్తున్నారని ఆ నోటఈనోట వినిపిస్తున్నాయి. లారీలలో బియ్యం తరలుతుందని సమాచారం అధికారులకు తెలిపినా స్పందించటం లేదని ఇదేమీ చోద్యమో అర్ధం కావటం లేదని అధికారుల తీరుపై పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**పెనుబల్లి మండల పరిధిలో**

పెనుపల్లి మండలం ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దు కావటంతో అక్రమ రవాణాకు అనువుగా ఉండటంతో అడ్డగోలుగా ఆంధ్ర రాష్ట్రానికి తరలిస్తున్నారని బడా వ్యాపారులతో మండలంలోని కొందరు దళారులు కుమ్మక్కై బియ్యం దందాని నిర్భయంగా సాగిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లోని జయంతి ఊరు పేరుని తన పేరుగా మలిచి జయంతి కేంద్రముగా దందాని కొనసాగిస్తూ రేషన్ బియ్యాన్ని ఆంధ్రాకి తరలిస్తున్నారని స్థానిక ప్రజానీకం బాహ్యటంగానే చర్చించుకుంటున్నారు.

**బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమార్కులు**

కొంత మంది అధికారుల అండదండలు తమకు మస్తుగా ఉన్నాయని మమ్మల్ని ఎవరు అడ్డుకోలేరని..రేషన్ బియ్యం అక్రమ రవాణాను ప్రశ్నించిన వారిపై ఎదురుదాడికి దిగి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా సమాచారం చెప్తున్న వారిపై డబ్బులు డిమాండ్ చేస్తున్నారని నెపం మోపి తప్పుడు కేసులు పెడతామని స్మగ్లర్లు బెదిరించడం దొంగే..దొంగ, దొంగ అన్నట్లు విస్మయాన్ని కలిగిస్తుందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**చోద్యం చూస్తున్న పౌరసరఫరాల శాఖ**

బియ్యం అక్రమ రవాణా దందాపై ఉక్కు పాదం మోపుతామని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నప్పటికీ.. సంబంధిత అధికారులు లోపాయికారిగా అక్రమార్కులకు అండగా నిలుస్తూ ఒకటి అర దాడులు చేస్తూ మమా అనిపిస్తున్నారు. బియ్యం దందా మండలంలో యదేశ్చగా జరుగుతున్నా అధికారులకు కనిపించకపోవటంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అక్రమ రేషన్ బియ్యం రవాణాను అరికట్టి బియ్యాన్ని బొక్కే భకాసురుల భరతం పట్టాలని పెనుబల్లి మండల ప్రజలు, ప్రజా సంఘాల నేతలు, మేధావులు, సమాజ శ్రేయస్సు కోరేవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# శాఖాపర లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, సూర్య బ్యూరో ఫిబ్రవరి 15:** శాఖాపర లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపిడివో లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నూతనంగా బదిలీపై జిల్లాకు వచ్చిన ఎంపిడివో లు కలెక్టర్ కు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలతో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. బదిలీలు, పోస్టింగ్ లు ప్రతి ఉద్యోగికి కొత్త జన్మ లాంటిదని, కొత్త స్టేషన్ కి వెళ్లినప్పుడల్లా, ప్రజాప్రతినిధులు, ప్రజలు క్రొత్త వారు ఉంటారని, ఇప్పుడు ఎలా పనిచేస్తున్నారు, ప్రజలకు ఎంత అందుబాటులో వుంటున్నారు, ఎంత బాధ్యాయుతంగా, ఎంత నిజాయితీతో వున్నారు అన్నది ముఖ్యమని అన్నారు. క్రొత్త ప్రభుత్వం, ప్రజలు క్రొత్త అంచనాలతో ఉంటారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున, ఎంపిడివో లపై ఎంతో బాధ్యత ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ఉందని, గ్రామాల్లో ప్రత్యేక అధికారులను మార్గనిర్దేశం చేస్తూ, ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. ఎంపిడివో లు చేసే పనులతో గ్రామాల్లో మార్పు వస్తుందన్నారు. ఎన్నికల సమయమని, నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. లేబర్ టర్నోవర్ పెంచాలన్నారు. వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి, అందరూ ఉపాధి హామీ పనులపై ఆధారపడతారని, ప్రతిఒక్కరికి పని కల్పించాలని అన్నారు. అవసరమైతే జాబ్ కార్డులు ప్రింట్ చేయించాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 5 వేల ఉపాధి హామీ కూలీలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. షెల్ఫ్ వర్క్ లు సరాసరి 200 కి తగ్గకుండా చూడాలన్నారు. మంజూరు పనులు



దరఖాస్తుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో విధుల నిర్వహణ చేయాలని కలెక్టర్ తెలిపారు.

సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో వేజ్ సీకర్స్ సరాసరి 23 ఉన్నట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి 50 మందికి తగ్గకుండా కూలీల గుర్తింపు చేయాలన్నారు. జిల్లాలో 1058 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి గాను ఇంకనూ 390 లకు క్యాప్చరింగ్ చేయాల్సి ఉందని, వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ క్రింద చేపట్టిన



వారంలోగా పూర్తికి చర్యలు తీసుకోవాలని, క్రొత్త పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రత్యేక అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నర్సరీల్లో త్వరగా మొలకెత్తే మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రాజెక్ట్ రాస్తా లో భాగంగా గ్రామాల్లోని డొంకల ఆక్రమణలు తొలగించి, రహదారి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ లో భాగంగా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్షలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఆర్. డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిప్యూటీ సిఇఓ బి. నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు.

# కొరవడిన ముందుచూపు

## -జెన్కో కు కోట్లలో నష్టం

వాస్తవానికి విద్యుత్ ఉత్పత్తికి ముడి సరుకైన బొగ్గును మండించిన స మయంలో కొన్ని వేల టన్నుల బూడిద బయటకు వస్తుంది. అయితే ఈ వచ్చిన బూడిదను సమీప గ్రామాల ప్రజల అ వసరాలకు స్థానిక ఫ్లై యాష్ బ్రిక్స్ కర్మా గారాలకు ఉచితంగా ఇవ్వాలనే నిబంధన ఉంది. కొంతకాలం జెన్కో ఈ బూడిదను ఉచితంగా ఇచ్చినా తాజాగా గత రెండేళ్లుగా బూడిద టన్ను ధర పెంచి సిమెంట్ కర్మాగా రాలకు విక్రయిస్తుంది. దీంతో బూ డిద కొనుగోలు చేయడానికి స్థానికులు ని రాసక్తత కనబరిచారు . దీని మూలంగా లక్షల టన్నుల బూడిద చెరువుల్లో పేరు కుపోయింది.దీంతో బూడిద నింపడానికి స్థలం సమస్య ఏర్పడింది. దీంతో జెన్కో బూడిద చెరువు చుట్టూ ఎత్తు పెంచేం దుకు ఐదు మీటర్ల ఎత్తు పెంచేందుకు టెండర్లు ఆహ్వానించింది. పలువురు పోటీ పొడుగా ఈ బూడిద చెరువు ఎత్తు పెం పుకు 25 కోట్లు టెండర్ తో పనులు ప్రారం భించారు. అయితే జెన్కో బూడిదను ఉ చితంగా ఇచ్చిన ఇంత ఖర్చు కాదని స్థాని కులు పేర్కొంటున్నారు. బూడిద ప్రభావిత ప్రాంతా లైన కరకవాగు, సూరారం, పాం డు రంగాపురం, రెడ్డిగూడెం. పునుకుల పుల్లయ్య గూడెం తదితర కాలుష్య ప్ర భావిత ప్రాంతాల ప్రజలు కాలుష్యం బారినపడి ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నా జెన్కో కనీసం ఈ ప్రాంతాల అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు కేటాయిం చకపోగా కనీసం స్థానిక కర్మాగారాలకు ఉచితంగా బూడిద కూడా ఇవ్వటం లేదని స్థా నికులు ఆరోపిస్తున్నారు. ఈ నేప థ్యంలో తెలంగాణ జెన్కో యాజ మాన్యం బూడిద చెరువుల ఎత్తు పెంపు పనులను నిలిపివేసి బూడిద తరలింపు పనులను ప్రారంభించాల ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ జెన్కోకు కూడా దీని మూ లంగా ఆదా అవుతుందని పేర్కొంటున్నారు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా... మూడు టిప్పర్ల పట్టివేత

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ఆంధ్రా నుండి తెలంగాణాకు గత కొంత కాలంగా అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతోంది. వారం రోజుల క్రితం మైనింగ్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న అక్రమ ఇసుక తోలకందారులు రూటు మార్చి గురువారం బోనకల్ సరిహద్దు ప్రాంతంలోని ఎన్టీఆర్ జిల్లాలోని వత్సవాయి నుండి పెంట్యాల వారి గూడెం, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల మీదుగా ఖమ్మంకు మూడు టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ముష్టికుంట్ల గ్రామంలో కోదండ రామాలయం వద్ద ఎస్సై మధుబాబు తమసిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పట్టుబడ్డ మూడు ఇసుక టిప్పర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేణుకా నామినేషన్‌కు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 15)మాజీ కేంద్ర రేణుకాచౌదరి రాజ్యసభ నామినేషన్ కార్యక్రమానికి కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్ళారు.పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఆధ్వర్యంలో తరలి వెళ్ళిన నాయకులు రేణుకా చౌదరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్ తరలివెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,ఎస్టీ సెల్ నాయకులు దారావత్ భద్రునాయక్,నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు,పొక్కిలి శ్రీను తదితరులు ఉన్నారు.

# రూపేష్‌ను పరామర్శించిన ఐటీ కమీషనర్ జీవన్‌లాల్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 15 )కారేపల్లి మండల బీఆర్ఎస్ మాజీ ప్రధానకార్యదర్శి కుమారుడు రూపేష్ ఇటివల క్రికెట్ అడుతూ ముక్కుకు తీవ్రగాయమైంది. ఖమ్మంలో చికిత్స తీసుకుంటున్న రూపేష్‌ను ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ ఐఆర్ఎస్ జీవన్‌లాల్ గురువారం పరామర్శించారు.రూపేష్ ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులతో పాటు వైద్యుడు డాక్టర్ చందునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యంను అందించాలని కోరారు.కొణిజర్ల మండలం పల్లిపాడుకు టెందిన యువకుడు సైతం గాయాలతో చికిత్స తీసుకుంటుండుగా అచనిన పరామర్శించారు.

# యస్.బి.ఐ.టి. లో టైం మేనేజ్మెంట్ పై 5 రోజుల శిక్షణా తరగతులు




**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..**
సమయం చాలా విలువైనదని, సమయాన్ని సద్వినియోగించడం క్రమ శిక్షణను నేర్పుతుందని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఐ.సి.టి అకాడమీ మరియు పేపాల్ సంయుక్తంగా నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ విద్యార్థులను ఉద్యేశించి ప్రసంగిస్తూ సమయం యొక్క విలువను తెలియజేశారు. ప్రతి విద్యార్థి సమయ పాలనను అవలంభించడం ద్వారా మంచి వ్యక్తిత్వం కలిగి ఉంటారని తెలిపారు. ఐ.సి.టి. మరియు పేపాల్ తమ సంస్థతో కొన్ని సంవత్సరాలుగా పరస్పర అంగీకారంతో అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వర్తించామని, విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. సమయాన్ని సరైన పద్దతిలో వినియోగించడం ద్వారా విజయం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఐదు రోజుల ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు టైం మేనేజ్మెంట్, ఆటిట్యూడ్ మరియు బిహేవిరియల్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, జాబ్ ఇంటర్వూలలో విజయం సాధించడం, రెజ్యూమ్ బిల్డింగ్ మరియు గ్రూప్ డిస్కషన్లపై వివిధ అంశాలలో శిక్షణ ఇప్పిస్తునట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్కుమార్ తెలిపారు. ఇటువంటి వృత్తి నైపుణ్య శిక్షణా తరగతుల ద్వారా విద్యార్థులను మార్కెట్ కు తగ్గట్లు సిద్ధం చేస్తునట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్లో గోల్డ్ మెడల్ గ్రహించిన ఐసిటి ట్రైనర్ యం.వి. రాజా ధీరజ్ పాల్గొని శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా౹౹ జె. రవీంద్రబాబు, డా|| యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, జి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి రేణుకా చౌదరిని సన్మానించిన టీపీసీసీ కార్యదర్శి కట్లారంగారావు మిత్ర బృందం



వైరాసూర్యమేజర్ న్యూస్: శ్రీమతి రేణుకా చౌదరికి ఘన సన్మానం కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరికి రాజ్యసభ సభ్యురాలుగా నామినేషన్ వేసేందుకు వెళ్తున్న సందర్భంగా హైదరాబాదులోని తన నివాసంలో టీపీసీసీ కార్యదర్శి ,ఎలక్షన్ క్యాంపియన్ కో కన్వీనర్ కట్ల రంగారావు వారి మిత్రబృందం ఘనంగా గజమాలతో సత్కరించడం జరిగింది అనంతరం శ్రీమతి రేణుక చౌదరి కి రాజ్యసభ సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు ,కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, రేచర్ల నాగేశ్వరావు ,ఐ ఎన్ టి సి యు జిల్లా కార్యదర్శి పానేం భాస్కర్, ఐ ఎన్ టి సి యు మండల నాయకులు గుత్తికొండ వీరబాబు, కట్ల సాయి, షేక్ మోసిన్, అబ్బూరి కాంతయ్య యామాల భాస్కర్, గున్నాల అను, వైరా మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గద్దెనెక్కిన సమ్మక్కా...

### - రెండవ రోజు భక్తిశ్రద్ధలతో జరిగిన మినీ మేడారం జాతర





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జాతర రెండవ రోజు భక్తిశ్రద్ధల తో గురువారం జరిగింది. ఇక్కడి కోతుల గుట్ట పైన ఉన్న కాళికామాత ఆలయం నుంచి సమ్మక్కను దివ్య రథంపై గద్దె పైకి తీసుకువచ్చారు. తొలుత సమ్మక్క - సారలమ్మ ఆలయం వద్ద నుంచి మేళతాళాలు, కోయ డప్పు వాయిద్యాలు, కోలాటాలు, శివసత్తుల నృత్యాలతో ఊరేగింపుగా కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారం( బెల్లం)ను భక్తులు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయం ఆధ్వర్యంలో మూడువేల మందికి మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీను స్వామి చౌదరి ,సైదులు స్వామి చౌదరి ,ఉప్పి సాయి చౌదరి , వెంకీ సాయి చౌదరి, మల్సూర్ స్వామి చౌదరి, యజ్ఞ నారాయణపురం లక్ష్మీ నరసింహ స్వామి చౌదరి, పొడుగు నరసింహారావు (త్రిపురాంబ), గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

### సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్. దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాలుహిట్లర్ రావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాయం తిరుపతిరావు, సిపిఐ జిల్లా నాయకులు కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ.. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత వైఖరితొ ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా కార్పొరేట్ లకు అప్పగించి పేదలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతున్నారని అన్నారు. 44 కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడుగా మార్పు చేస్తున్నారని కార్మికులకు గొడ్డలి పెట్టని అన్నారు. ఉపాధి హామీ చట్టం కుదించి వ్యవసాయ కూలీలకు తీరని నష్టం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారం రూ. 600 చెల్లించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పాలకపక్షం నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు బీరెల్లి లాజరు, సిపిఐ కొమ్మినేని సుధాకర్, కాటినేని శ్రీనివాసులు, సిఐటియు నాయకులు చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు మద్దెల ఏసోబు, కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరావు, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

### అందించిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**జోనెబోయిన చారిటబుల్ గురువారం దివ్యాంగుడికి ట్రై సైకిల్ వితరణగా అందజేశారు. ఎపి లోని ఎన్. టి. ఆర్ జిల్లా నూతిపాడుకు చెందిన గమాసు ఏసుబాబు పుట్టుకతో రెండుకాళ్ళ పనిచేయక నడవలేని స్థితిలో ఎక్కడికైన వెళ్ళాలంటే ఇబ్బంది పడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో అతని తల్లి కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుండగా ట్రైసైకిల్ కొనే స్థోమత లేక జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు. ట్రస్ట్ వ్యవస్థాపక నిర్వాహకురాలు జోనెబోయిన అన్నపూర్ణ ఆవికలాంగుడికి రూ 10వేలు విలువైన ట్రైసైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఏసుబాబు, అతని కుటుంబ సభ్యులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకలు అన్నపూర్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. జోనే బోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు విరాళాలు అందజేసి అనేక మంది దివ్యాంగులకు ట్రై సైకిల్లు, వీల్ చైర్లు అందించారు. సేవా దృక్పథం కలిగి జోనె బోయిన చారిబుల్ ట్రస్ట్ స్థాపించి నిర్వహరాలిగా సేవలు అందిస్తున్న అన్నపూర్ణని పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నీలపాల నరసింహారావు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ యోగేంద్ర స్వామి జయంతి వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో కొలువైయున్న అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ ప్రతిష్టాపకులు శ్రీ రామ యోగేంద్ర స్వామి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి యోగేంద్ర స్వామి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పటించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మొదటిరోజు విజయవంతమైన చేపల పెంపకంపై శిక్షణ



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "దేశవాళి తెల్ల చేపల పెంపకం " అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట,భద్రాద్రికొత్తగూడెం, మరియు నల్లగొండ జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, వరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం మాట్లాడుతూ.... మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని మంచి చేప పిల్లల మరియు చేపల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడంలో సహకరిస్తారని తెలిపారు. జి. ఆంజనేయస్వామి, జిల్లా మత్స్య శాఖ అధికారి, ఖమ్మం మాట్లాడుతూ మత్స్య సంపదకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని డిమాండు ఉందని, గర్భిణీ స్త్రీలు చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా, అందంగా మరియు తెలివిగా ఉంటారని, మానవుని శరీరంలోని ప్రతి అవయవానికి చేప ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుందని తెలిపారు. భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి వివరిస్తూ, చేపల పెంపకానికి కావలసిన అనువైన చేప జాతుల గురించి మరియు వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాస్త్రవేత్తలు డాక్టర్ జి విద్యాసాగర్ రెడ్డి డాక్టర్ శ్యామ్ ప్రసాద్, జి శ్రీనివాస్ గౌడ్, బి, రవీందర్ చాపల రకాల గురించి క్లుప్తంగా మత్స్యకారులకు వివరించారు.

# గుండె పోటు తో ఆర్ టీ సీ డ్రైవర్ మృతి

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (15) :**



సత్తుపల్లి ఆర్ టీ సీ డిపోకు చెందిన కాకాని శ్రీను (46) విధుల్లో భాగంగా సత్తుపల్లి నుండి ఖమ్మం వెళ్లే క్రమంలో ఒక్క సారిగా కల్లూరు బస్ రాగానే ఛాతీలో నెప్పి మొదలవడం జరిగింది అని, ఆ క్రమంలో బస్ ఒక ప్రక్కకు పెట్టి కల్లూరు లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు శ్రీను వెళ్ళగానే అక్కడ ఉన్న వైద్యులు వైద్యం ఇస్తున్న తరుణంలో శ్రీను మృతి చెందినట్లు వారు తెలిపారు. వెంటనే శ్రీను ది వేంసూర్ మండలం లో గల రామన్నపాలెం గ్రామానికి చెందినవారని తెలుపగా అక్కడి స్థానికులు సమాచారం మేరకు శ్రీను భౌతిక కాయాన్ని తన స్వగ్రామం రామన్నపాలెం గ్రామానికి తీసుకు వెళ్లినట్లు వారు తెలిపారు.

# నూతన కానిస్టేబుల్ గా ఎన్నికైన పూర్ణచందర్ కు ఘన సన్మానం

**మున్నూరు కాపు మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ**





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)** మధిర మున్సిపాలిటీ 14వ వార్డు యాదవ బజార్ కి చెందిన యాలగాల వెంకటేశ్వరరావు కుమారుడు యలాగాల పూర్ణచందర్ బుధవారం ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎన్నికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియమిక పత్రాన్ని అందుకున్న సందర్భంగా మున్నూరు కాపు మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ వెంకట కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పూర్ణచందర్ అంచరంచలగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు మధిర మండల సెక్రెటరీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మధిర టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ మిరియాల సీతారామయ్య బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు బిజే వైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం మత్తి నాగేశ్వరరావు తోటా వెంకటేశ్వర్లు గుర్రం శ్రీనివాసరావు మరియు దళిత సామాజిక వర్గ నాయకులైన బొక్క పుష్ప రావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి సబ్ జూ.కబడ్డి కి ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**



రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు శ్రీనిధి స్కూల్ విద్యార్థులు ఎంతకైనట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ బి. అంజన్న బాబు ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఖమ్మం లో జరిగిన ఖమ్మం జిల్లా కబడ్డి అసోసియేషన్ సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్ లో శ్రీనిధి విద్యార్థులు వి. అమృత, డి. అశ్విత ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థులను అంజన బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు వ్యాయామ ఉపాధ్యాయుడు కనక పూడి ప్రవీణ్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తా

**బోనకల్ ఎస్సై మధుబాబు**




బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మధుబాబు గురువారం సూర్య మేజర్ న్యూస్ తో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తానన్నారు. ప్రజల్లో పోలీసు వ్యవస్థపై ఇంకా మంచి పేరు తీసుకువస్తానని ప్రజలు తనకు సహకరించాలన్నారు. విధుల పట్ల ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి అక్రమ రవాణా గాని, అవాంఛనీయ సంఘటనలు గానీ జరగకుండా తాను గానీ సిబ్బంది గానీ విధుల పట్ల అంకితభావంతో నడుచుకుంటామన్నారు. మండలంలో అక్రమ రవాణా, సాంఘీక కార్యకలాపాలు జరిగితే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. వాహనదారులకు పలు సూచనలను చేశారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహన అనుమతి పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా పార్కింగ్ స్థలాల్లో వాహనాలను నిలపాలన్నారు. మండలంలో ప్రశాంత వాతావరణ ఉండేలా కృషి చేస్తానన్నారు.

# డిసిబ కు అవిశ్వాస తీర్మానం అందజేసిన డైరెక్టర్లు.



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...మండలంలోని చేగోమ్మ సొసైటీ చైర్మన్ ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కు మరో షాపు తగిలింది. సొసైటీ డైరెక్టర్లు మొత్తం 13 మంది గాను 8 మంది డైరెక్టర్లు గాను అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది. జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు గురువారం అవిశ్వాస తీర్మానం లేఖను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేఖర్ పై తనకు విశ్వాసం లేదని పదవి నుంచి తొలగించాలని తక్షణం అవిశ్వాస ప్రవేశానికి తేది నిర్వహించాలని డైరెక్టర్లు డిసిఒకు ఫిర్యాదు చేశారు. ఇటీవల జీళ్ళచెరువు గ్రామంలో ని దేవాలయ భూములలో మట్టి అక్రమ తోలకాల విషయంలో పై అధికారుల విచారణలో తేలడంతో శేఖర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే.. అవిశ్వాసం తీర్మానం అందజేసిన వారిలో గోపగాని ముత్తయ్య, భైరవల్లి నాగయ్య, ఇంటూరి ఉపేందర్, బానోత్ సౌమ్య, నరసింహారావు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, గురు స్వామి, వెంకన్న ఉన్నారు.

# యూనియన్ బ్యాంకు లో చేరండి

**– ప్రమాద బీమా రూ.30 లక్షలు పొందండి**




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ప్రభుత్వ రంగ సంస్థ కు చెందిన యూనియన్ బ్యాంకు లో ఖాతాదారులుగా చేరి, ప్రమాద బీమా కింద రూ.30 లక్షల బీమాను పొందాలని ఎన్.వి.ఆర్ కాంప్లెక్స్ బ్రాంచ్ సత్తుపల్లి యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ జి శ్రీలక్ష్మి తెలిపారు. గురువారం యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ నందు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బ్యాంకులో సేవింగ్, కరెంట్ అకౌంట్ పొందడం ద్వారా ఖాతాదారునికి జరిగే ప్రయోజనాల గురించి సూచించారు. ఖాతాదారులకు మెరుగైన సౌకర్యం అందించేందుకు గాను ప్రతినెల 15 తారిఖు బ్యాంకు నందు ఖాతాదారుల సమావేశం నిర్వహించి ఖాతాదారుల నుంచి డిపాజిట్లను సేకరించే విధంగా ఖాతాదారులకు అవగాహన కల్పించునున్నామని, ప్రతినెల ఒక ఖాతాదారున్ని సన్మానించనున్నట్లు ఆమె వివరించారు.అనంతరం సీనియర్ ఖాతాదారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖాతాదారులు సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ ముజాహిద్, రామకృష్ణ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు అస్వస్థత

**– అంగన్వాడీ కేంద్రంలో బల్లి పడ్డ ఆహారం తిని పలువురు చిన్నారులకు అస్వస్థత**



కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (15) : మండల పరిధిలోని కృష్ణయ్య బంజర గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బల్లి పడిన ఆహారం తిని ఇద్దరు చిన్నారుల తో పాటు ఇద్దరు వంట మనుషులు అస్వస్థతకు గురయ్యారు.

**వివరాలు ఇలా ఉన్నాయి :-**

అంగన్వాడి కేంద్రంలో అన్నం తిన్న ఆరేళ్ల గౌతం,నాలుగేళ్ల పావన, అనే చిన్నారులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.వారితో పాటు వంట మనిషి చిన్ని కృష్ణ,ఆయ అంకిలు సైతం అదే ఆహారం తినటం తో విపరీతమైన కడుపు నొప్పి రావడంతో హుటాహుటిన కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.అన్నంలో బల్లి పడిన విషయాన్ని గమనించని సిబ్బంది పిల్లలకు ఆహారం అందించి ఆ తరువాత వారు తినే సమయంలో అన్నంలో ఉన్న బల్లిని గమనించారు.అప్పటికే చిన్నారులు కడుపులో నెప్పితో బాధపడుతూ , ఉండటంతో హుటాహుటిన వైద్యశాలకు వారిని తరలించారు.చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని , ఎ టువంటి ప్రమాదం ఏమి లేదని వైద్యురాలు తెలిపారు.అయితే వైద్యశాలలో లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే మట్టా రాగమయి చరవాణి ద్వారా వారిని ఆమె పరామర్శించారు

# మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలి

**భైరవునిపల్లి గ్రామదీపిక ఏకగ్రీవంగా ఎన్నిక**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని ఐకేపీ సీసీ వెంకటరమణ సూచించారు.మండలం లోని భైరవునిపల్లి గ్రామ సంఘ చైతన్య గ్రామ సమాఖ్య సమావేశం ను నిర్వహించారు.ఇటీవల గ్రామ దీపిక మృతి చెందటంతో నూతన గ్రామదీపిక ను ఎన్నుకునేందుకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.గ్రామానికి చెందిన సభ్యురాలు గోపి నాగలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం తో మహిళలు వృద్ధి చెందాలని అన్నారు.రుణాలు పొందటంతో పాటు,రికవరీ కూడ నూరు శాతం ఉండాలని అన్నారు.ఆదర్శ సమాఖ్య గా నిలవాలని సూచించారు.ప్రభుత్వం అందించే రాయితీలు పొందాలని సూచించారు. చెల్లింపులు సక్రమంగా చెల్లించి,సంఘాలు ఆదర్శంగా నిలవాలని అన్నారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నాగలక్ష్మి ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో సర్కిల్ అధ్యక్షురాలు బోల్లికొండ శ్రీలత,సుభద్ర,పద్మ,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు రాకుండా అప్రమతంగా ఉండాలి

**ఆర్డబ్ల్యుఎస్ డీ.ఈ.ఈ. ఓం ప్రకాష్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** పంచాయతీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అప్రమతంగా ఉండాలని ఆర్డబ్ల్యుఎస్ డీ.ఈ.ఈ. ఓం ప్రకాష్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్అడబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ విభాగం అధికారులు సంయుక్తంగా ప్రతీ పంచాయతీలలో తాగునీటి సమస్యల పై పరిశీలించారు. మండలం లోని కోనాయిగూడెం గ్రామపంచాయతీ ను గురువారం సందర్శించారు. గ్రామంలో తాగునీటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ...వేసవి సమీపిస్తున్నందున్న ముందస్తుగా తాగునీటి సమస్యల ను నివారించాలని, సూచించారు.అత్యవసర పనులు గుర్తించి వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మంచినీరు కలుషితం కాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ పంచాయతి కార్యదర్శి బోళ్ల వీరబాబు, సిబ్బంది బొడ్డు ఆంజనేయులు,కస్తాల గోపయ్య పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - జిల్లా ఎస్పి రోహిత్ రాజు







ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ క్రీడలు అమానాసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. ఉద్యోగులు నిత్యం విధుల్లో ఎదుర్కొంటున్న పని ఒత్తిడిని అధిగమించడానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. ఆటల ద్వారా స్నేహ భావం పెంపొంది ఉద్యోగుల మధ్య ఐకమత్యం పెంపొందుతుందన్నారు. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, ఈ పోటీల్లో తమలో దాగిన క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. అనంతరం టీఎన్ జివో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు మాట్లాడుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టిఎన్‌జివో) జిల్లా యువజన క్రీడల శాఖాధికారి సంయుక్తంగా ఖేలో భద్రాద్రి పేరిట క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని చెప్పారు. భద్రాద్రి జిల్లాలోని వివిధ శాఖలలో పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, నాల్గవ తరగతి సిబ్బందికి గురువారం నుండి ఈ నెల 17వరకు వైభవంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల శ్రేయస్సుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుల ఇంటికి చేర్చే క్రమంలో నిరంతరం సేవలందిస్తున్నామని తెలిపారు. విధుల్లో ఎంతో బిజీగా ఉండి పని ఒత్తిళ్ళను అధిగమించేందుకు మానసిక, శారీరక ఉల్లాసాన్ని అందించాలనే సంకల్పంతో జిల్లా పరిపాలనాధికారి డా ప్రియాంక అధ్యక్షతన ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ వంటి ఎనిమిది విభాగాల్లో మొత్తం 295 టీములుగా ఉద్యోగులు క్రీడా పోటీలలో పాల్గొంటున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్రీడా పోటీల్లో అన్ని స్థాయిల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటుతున్నారని వెల్లడిరచారు. అనంతరం ఎస్పి రోహిత్ రాజు టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు, జిల్లా యువజన క్రీడల అధికారి టి సీతారం, టిఎన్‌జివో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ చైతన్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సిహెచ్ రామనర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి జి వీరబాబు, జె సోమయ్య, పి ప్రకాష్, ఎస్‌కె జానిమియ, జి రమేష్, ఎం విజయలక్ష్మీ, జి ఉషారాణి, ఎం కళ్యాణి, అన్ని తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు, శాఖాపరమైన ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెఓసి - 2 విస్తరణ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధ్యక్షతన నిర్వహణ**

**- ఎవరికీ ఏ నష్టం ఉండదని అధికారులు.. నష్టమే అని ప్రజలు**

**- మొత్తానికి ప్రజాభిప్రాయానికి ఆమోదం తెలిపిన కలెక్టర్**






టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని - 2 విస్తరణ పనుల కోసం గురువారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధ్యక్షతన సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం (ఈఈ) బి.రవీందర్ నిర్వహించారు. కేఓసి విస్తరణ పనులతో ఎలాంటి వ్యవసాయ భూములకు, అటవీ భూములకు, గ్రామాలకు నష్టం జరగదని, ఉన్న గని ప్రాంతాన్ని మాత్రమే విస్తరిస్తున్నామని సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. మొత్తం 446.10 హెక్టార్ల భూమి అవసరం ఉందని అందులో ప్రభుత్వ భూమి 100.247 హెక్టార్లు, ఎస్టైన్మెంట్ భూమి 70.708 హెక్టార్లు, ప్రైవేట్ భూమి 43.305 హెక్టార్లు, సర్ఫస్ హక్కులు కలిగిన అటవీ భూమి 231.840 హెక్టార్లు భూమి సింగరేణి స్వాధీనం లోనే ఉందని, నిర్వాసితులు, భూమికి నష్టపరిహారం చెల్లింపు ఇవ్వడం కానీ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు లేవని, కేవలం పర్యావరణ అనుమతులు మాత్రమే అవసరమని తెలిపారు. గని ప్రాంతం సమీపంలోని ప్రజల అభిప్రాయాలూ తెలుసుకొనేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. సిగరేణి జనరల్ మేనేజర్ (పర్యావరణం) గణపతి సింగరేణికి వచ్చే ఆదాయ వనరులు బొగ్గు ఉత్పత్తి, పర్యావరణం కోసం చేపట్టే చర్యలపై వివరించారు.

సింగరేణి మాటలన్నీ బూటకమే..

కెఓసి - 2 విస్తరణ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ అంత బూటకమేనని పలువురు నాయకులూ అభిప్రాయం వ్యక్తం చేశారు. మొదట తమకు అనుకూలంగా ఉండేందుకు కొందరు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల చేత చెప్పించారు. దీనిపై అక్కడ హాజరైన ప్రజలు నిరసన తెలిపారు. నాయకులూ ఆవునూరి మధు, బానోత్ ఉక్లా, రేపాకులా శ్రీనివాస్, గుగులోత్ రాంచందర్, కే సారయ్య, లక్కినేని సురేందర్ రావు, సర్వారెడ్డి, భూక్యా దళ్ సింగ్, బానోత్ రామ తో పాటు కొన్ని స్వచ్ఛంద సంస్థల సభ్యులు మళ్లాడారు. కొందరు మాత్రమే సింగరేణికి అనుకూలంగా మళ్లాడిన, ఎక్కువ మంది బొగ్గు అవసరాలు ముఖ్యమే ఐన ప్రభావిత ప్రాంతాల ప్రజలను పట్టించు కోవడం లేదని, వచ్చే నిధులు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితి అని అభిప్రాయం పడ్డారు. కాలుష్యం నివారణ చేస్తూ, సమీప గ్రామాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అంతే కాకుండా నిర్వాసితులకు ఇంకా పరిహారం రాలేదని వివరించారు. అందరి అభిప్రాయాలను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక ఆలా మళ్లాడుతూ పెత్రంచెలక, బోడు, కొప్పురాయి గ్రామాలలో ఆర్ఓఆర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, సింగరేణి ఒప్పుకున్నా పనులన్నీ ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలనీ తెలిపారు. ఇది కేవలం పర్యావరణ అనుమతుల కోసమేనని, ఇతర సమస్యలను తానూ త్వరలో చర్చించి పరిస్కహరించేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలో యస్ ఓ టు జిఎం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ప్రహ్లాద్, బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ సౌరబ్ సుమన్ ఇతర ఏరియా గనులు విభాగాల ఉన్నతాధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇల్లందు డిఎస్ పి రమణ మూర్తి ఆధ్వర్యంలో టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, సింగరేణి భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# కే.ఎల్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- పట్టణపరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల అయిన కె.ఎల్. ఆర్ కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్(ఎన్ బిఏ) గుర్తింపు లభించింది. ఈ కళాశాలలో గల మూడు విభాగాలకు సిఎస్‌ఈ, ఈసిఈ, ఈఈఈ లకు ఎన్‌బిఏ నిపుణలతో తనిఖీ బృందం డిసెంబర్ 8 నుండి డిసెంబర్ 10 వరకు అంశాల వారీగా అధ్యయనం చేసి ఎన్ బిఏ (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్) అనుగుణంగా అన్ని వసతులు ఉన్నాయని సిఫార్సు చేసింది. కె.ఎల్.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు 2024 ఫిబ్రవరి 14 న ఎన్ బి ఏ గుర్తింపు ఇస్తున్నట్లుగా ప్రకటించడం జరిగిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గుర్తింపు ఉన్న ఏకైక ఇంజనీరింగ్ కళాశాల కే.ఎల్. ఆర్ అని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని కళాశాల చైర్ పర్సన్ కే.నాగమణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సురేంద్ర కుమార్. కళాశాల డైరెక్టర్లు కే.మురళి ప్రసాద్, బి.కాశీ విశ్వనాథ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కొరవడిన ముందుచూపు

**-జెన్కో కు కోట్లలో నష్టం**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- విద్యుత్ ఉత్పత్తిలో జాతీయస్థాయి లో గుర్తింపు పొందిన తెలంగాణ జనరేషన్ కార్పొరేషన్ కు ముందుచూపు కొరవడింది. దీంతో కొట్లాది రూపాయల డబ్బును వృధా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తిలో జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన పాల్వంచ లోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 7వ దశకు అనుబంధంగా రూ 31 కోట్ల వ్య యంతో బూడిద చెరువు ఎత్తు పెంచుతూ సంస్థకు భారీ నష్టాన్ని మూట కట్టుకుం టుంది. వాస్తవానికి విద్యుత్ ఉత్పత్తికి ముడి సరుకైన బొగ్గును మండించిన స మయంలో కొన్ని వేల టన్నుల బూడిద బయటకు వస్తుంది. అయితే ఈ వచ్చిన బూడిదను సమీప గ్రామాల ప్రజల అ వసరాలకు స్థానిక ఫ్లై యాష్ బ్రిక్స్ కర్మా గారాలకు ఉచితంగా ఇవ్వాలనే నిబంధన ఉంది. కొంతకాలం జెన్కో ఈ బూడిదను ఉచితంగా ఇచ్చినా తాజాగా గత రెండేళ్లుగా బూడిద టన్ను ధర పెంచి సిమెంట్ కర్మాగా రాలకు విక్రయిస్తుంది. దీంతో బూ డిద కొనుగోలు చేయడానికి స్థానికులు ని రాసక్తత కనబరిచారు . దీని మూలంగా లక్షల టన్నుల బూడిద చెరువుల్లో పేరు కుపోయింది. దీంతో బూడిద నింపడానికి స్థలం సమస్య ఏర్పడింది. దీంతో జెన్కో బూడిద చెరువు చుట్టూ ఎత్తు పెంచేం దుకు ఐదు మీటర్ల ఎత్తు పెంచేందుకు టెండర్లు ఆహ్వానించింది. పలువురు పోటీ పొడుగా ఈ బూడిద చెరువు ఎత్తు పెం పుకు 25 కోట్లు టెండర్ తో పనులు ప్రారం భించారు. అయితే జెన్కో బూడిదను ఉ చితంగా ఇచ్చిన ఇంత ఖర్చు కాదని స్థాని కులు పేర్కొంటున్నారు. బూడిద ప్రభావిత ప్రాంతా లైన కరకవాగు, సూరారం, పాం డు రంగాపురం, రెడ్డిగూడెం. పునుకుల పుల్లయ్య గూడెం తదితర కాలుష్య ప్ర భావిత ప్రాంతాల ప్రజలు కాలుష్యం బారినపడి ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నా జెన్కో కనీసం ఈ ప్రాంతాల అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు కేటాయిం చకపోగా కనీసం స్థానిక కర్మాగారాలకు ఉచితంగా బూడిద కూడా ఇవ్వటం లేదని స్థా నికులు ఆరోపిస్తున్నారు. ఈ నేప థ్యంలో తెలంగాణ జెన్కో యాజ మాన్యం బూడిద చెరువుల ఎత్తు పెంపు పనులను నిలిపివేసి బూడిద తరలింపు పనులను ప్రారంభించాల ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ జెన్కోకు కూడా దీని మూ లంగా ఆదా అవుతుందని పేర్కొంటున్నారు.

# నూతన తహసీల్దార్ శీనివాసరావును కలిసిన ప్రజా ప్రతినిధులు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కే శ్రీనివాసరావును మండల ప్రజా ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు తహసిల్దార్ ను కలిసిన వారిలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, సున్నం నాగమణి, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, మాజీ సర్పంచ్ కునుసోతూ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని పెద్దతండా గ్రామంలో రేగళ్ల ఉమ్మడి గ్రామపంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు , డాక్టర్ బిఎస్ రావు డాక్టర్ రవి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్య వీరభద్రం అతిథులుగా పాల్గొన్నారు.

-సంత్ సేవాలాల్ మహారాజ్ పోరాట యోధుడు.

రేగళ్ల ఉమ్మడి పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘంసహాయ కార్యదర్శి మాట్లాడుతూ బంజారా జీవితాల్లో వెలుగులు నింపడానికి సంచార జీవితం గడుపుతున్న వారిని చైతన్యం చేసి, వారిలో పోరాటపటమను తెగువను కల్పించినటువంటి మహెూన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ చాలా మహెూన్నతమైన చరిత్ర ఉన్న బంజారాలలో ఆనాడు చదువుకున్న మేధావులు లేకపోవడం వల్లనే చరిత్ర నిర్వీర్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బంజార సోదరులు ఏకతాటి మీద నడిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. ఆయన యొక్క పోరాటా పటిమను పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నువ్వు నా వంతు కృష్ణ నాయక్ గణేష్ నాయక్ వీరన్న నాయక్ రత్న నాయక్ బాలాజీ నాయక్ అమర్ సింగ్ నాయక్ షణ్ముఖ నాయక్ మోతిలాల్ నాయక్ సురేష్ నాయక్ రాములు నాయక్ బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టును ఖండించండి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- బహుజన సమాజ్ పార్టీ ( బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టును ఖండించాలని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మెర రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం జన్వాడ గ్రామంలో సుమారు 300 మంది క్రైస్తవ మతస్తులను ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ఇనుప రాడ్లతో అన్యాయంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఈ విషయం తెలుసుకొని వారిని పరామర్శించడానికి వెళ్లిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన నిందితులను వదిలివేసి పరామర్శించడానికి వెళ్ళిన వారిని అక్రమంగా అరెస్టు చేయడం నీతిమాలిన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన తెలంగాణ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలనే అనుసరించి ముందుకు వెళితే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# కార్మికుల చేయి చేయి కలిపి కార్మికుల సత్తా చాటాలి

**- నేడు సమ్మెలో కార్మికులు, కర్షకులు స్వచ్ఛందంగా పాల్గొనాలి**

**- సిపిఎం,సిపిఐ మండల కార్యదర్శులు**



పినపాక,సూర్య (మేజర్ న్యూస్) -కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె లో మండలం లో ఉన్న అన్ని కార్మిక సంఘాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వామపక్ష నాయకులు కోరారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పద్మనాభ రాజు, సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్నలు మాట్లాడుతూ శుక్రవారం జరిగే సమ్మె లో కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కార్మికుల చేయి చేయి కలిపి కార్మికుల సత్తా చాటాలని దేశ వ్యాప్త సమ్మె నుజయప్రదం చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్,మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన కార్మికుల, రైతుల, సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించకపోగా అనేక సమస్యలను నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని, 12 గంటల పని విధానం అమలు చేస్తుందన్నారు. రేపు జరిగే సమ్మెలో కార్మికులు, కర్షకులు, వ్యాపారస్తులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మనోహరా చారి, పత్తిపాటి నాగేశ్వరరావు, వెంకటాచారి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు పూస వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కురసం లక్ష్మయ్య, సిఐటియు మండల నాయకులు దడిగల సత్యనారాయణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో పలుచోట్ల ఘనంగా సేవలాల్ జయంతి.



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండలంలోని పలు గ్రామాలలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గోలియాతండా సేవాలాల్ గుడి, మద్రాస్ తండా, టేకులపల్లిలో ఘనంగా భోగి బండార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఇల్లందు ఏటిడిఓ





రూపాదేవి, ఇస్లావత్ నామా నాయిక్ ,భూక్య కస్నా, బాణోత్ శంకర్,మూడ్ సంజయ్, హరిలాల్, ఇస్లావత్ మంగ్య నాయిక్,ఇస్లావత్ దేవసింగ్,ఇస్లావత్ సాయి,బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ బాధావత్ ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి బానోత్ రవీందర్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ మండల నాయకులు బానోత్ సాదరాం సాధు, మంగీలాల్, శంకర్, రాందాస్, కృష్ణ, సందీప్, సురేష్, హరిదాస్, పద్మ , బానోత్ రామనాయక్ ,తేజావత్ రవి నాయక్ ,భూక్యా బాలకృష్ణ నాయక్ ,బానోత్ కృష్ణ నాయక్ ,ఇస్లావత్ దేవ్ సింగ్ ,భానోత్ రవి ,ఇస్లావత్ సాయి, తేజావత్ దేవ్ సింగ్ ,బానోత్ శంకర్, బాలాజీ, బానోతు నాగేశ్వరరావు ,బానోతు రవీందర్, మంగీలాల్ మాలోత్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో విటమిన్ ఏ పంపిణీ



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని బుడ్డగూడెం, సోంపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గురువారం విటమిన్ ఏ లిక్విడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు బేబి,గోపోజి దేవమణి, ఏఎన్ఎం లక్ష్మిలు మాట్లాడుతూ చిన్నారులకు రేచీకటి రాకుండా ప్రభుత్వం ఈ లిక్విడ్ ను సరఫరా చేయడంతో వాటిని చిన్నారులకు వేయడం జరుగుతుందని వారు తెలిపారు. చిన్నతనంలో వీటిని వేయడం వల్ల రేచీకటి దూరమవుతుందని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యం వంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# రహదారి మరమ్మత్తు పనులు ప్రారంభం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషితో సాయన పల్లి నుండి వీరాపురం వరకు రూ 6 లక్షల వ్యయంతో రహదారి మరమ్మతు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, సాయనపల్లి ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, పిఎస్ఆర్, పివిఆర్ యువసేన మండల కో ఆర్డినేటర్ ఎస్కే ఖదీర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండాల నుండి మణుగూరు, గుండాల నుండి మేడారం జాతరకు వెళ్లే ప్రధాన రహదారి కావడం గతం నుండి మరమ్మత్తులకు నోచుకోకపోవడం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రూ 6 లక్షలు మంజూరు చేయించి రహదారి మరమత్తు పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తాపురం మాజీ సర్పంచ్ పూనెం సమయ్య, సీపీఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, టీజేఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, మండల యువజన నాయకులు దార అశోక్, ఎస్కే ఇస్రార్, ఎస్కే కాసీం, బొంగు చంద్రశేఖర్, ఇర్ప కన్నయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పురుషుడు సంత్ సేవాలాల్ మహారాజ్

**-భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో ఆదర్శ పురుషుడు శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు గురువారం ఎల్హెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా చెన్నయ్య ఆధ్వర్యంలో బంజారా నాయకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి సంప్రదాయ గీతాలపన చేశారు. అనంతరం భోగ్ బండోరా కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజన ఆరాధ్య దైవమే కాదని అందరికీ ఆరాధ్యుడేనని, గిరిజనులకు దశాదిశా చూపి హైందవ ధర్మం, గొప్పదనం, విశిష్టతను తెలియజేప్పడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతున్నారని, ప్రతి ఒక్కరూ ఆయన ఓనత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేశారని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని, ఆయన ఆశయా సాధన మన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ మండల అధ్యక్షులు లాకావత్ రాజు, గౌరవ అధ్యక్షులు బానావత్ వెంకటేశ్వర్లు, బంజారా నాయకులు లాకావత్ సత్యనారాయణ, సంతోష్, అభిరామ్, బంజారా ఉపాధ్యాయులు దారావత్ రమేష్, బాణావత్ శ్రీను, సూరమ్మ, రాణి, బాలకృష్ణ, లక్ష్మీ, లాకావత్ వెంకటలక్ష్మి, సతీష్, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల కాలేజీ ఆఫ్ ఎక్సలెన్సీ సి ఓ ఈ ప్రవేశ పరీక్ష

**-సకాలంలో అభ్యర్థులు హాజరుకావలి**

**- ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) -గురుకుల జూనియర్ కళాశాలలో తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలల్లో చేరేందుకు నిర్వహించే కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీవోఈ) ప్రవేశ పరీక్షను ఈ నెల 18 నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 08 పరీక్ష కేంద్రాలు సిఓఈ భద్రాచలయి యు ఆర్ జె సి మణుగూరు, కొత్తగూడెం యుఆర్‌జెసి- ఈఎంఆర్-భద్రాచలం, ఈఎంఆర్-సింగరేణి, ఆర్‌డిసి, ఖమ్మంలో సుమారు 3081 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వారికి కావాల్సిన ఏర్పా ట్లను పూర్తి చేశామని ఆయన తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు 18వ తేదీ ఉదయం 8 గంటల వరకే వారికి కేటాయించిన గురుకులం పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డు, ప్యాడ్, నీలం, నలుపు వర్ణం పెన్నులు తీసుకొని రావాలని ఆయన అన్నారు.



# గొందిగూడెం కొత్తూరు గ్రామంలో ఆయుర్వేద వైద్య శిబిరం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని గొంది గూడెం కొత్తూరు గ్రామం లో ప్రజలు విషజ్వరాలు మరియు కీళ్ల సంబదిత వ్యాధితో బాధపడుతున్నందువలన గురువారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జి .అరుణ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మహిళలు రక్తహీనత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ఆహార నియమాలు వివరించారు. అనంతరం రోగులను పరీక్షించి ఆయుర్వేద మందులు అందచేయడం జరిగింది.ఆయుర్వేద జీవన శైలి, ఔషధాల విశిష్టత మరియు వాతావరణ మార్పుల ద్వారా శారీరకంగా వచేటువంటి వ్యాధులు మరియు గృహ వైద్య చిట్కాలు వివరించారు.ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఎం . సంధ్యారాణి, ఎఫ్ఆర్ఓ ఎస్ రమేష్, ఆశ కార్యకర్త,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**-అఖిలపక్ష రాజకీయ పార్టీలు**



అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్) – ఈనెల 16న రేపు జరగబోయే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అశ్వాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, సిపిఎం, టీజేసి, అఖిలపక్ష పార్టీలు మండల ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి బిక్షమయ్య, అనంతనేని సురేష్, లు మాట్లాడుతూ కార్మిక సంఘాలు రైతు సంఘాలు రాజకీయ పార్టీలు కార్మిక కర్షకుల ఐక్యత తో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్స్ రద్దు మరియు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు ఫరం చేయకుండా ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా కనీస మద్దతు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పనిని 200 రోజులకు పెంచి రూ 600 కనీస వేతనం అమలు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ అన్ని స్కీం లకు బడ్జెట్ పెంచి కనీస వేతనాలు అమలు చేయాలని వారిని అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం రంగం, ఐకెపి, గ్రామ పంచాయతీ వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. ధరల పెరుగుదలను అరికట్టాలని ఆహార వస్తువులు , నిత్యవసరాలపై జిఎస్టిని ఉపసంహరించాలని, పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంటగ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్నీ తగ్గించాలని, చౌక ధరల దుకాణంలో 14 రకాల వస్తువులు అందుబాటులోకి తీసుకురావాలని, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించి ప్రజలకు సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యం విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని, జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి) 2022 ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రారెడ్డి, నాయకులు,సిపిఐరాయపూడి రాజేష్,ఈనపేల్లి పవన్ సాయి, ఇరుగు శ్రీకాంత్, రెడ్డిపోయిన వెంకన్న, టిడిపి నాయకులు వాసు,సిపిఎం నాయకులు, టీజేసి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఔదార్యం ఇది ...!

- తండ్రి బాటలో తనయులు...

- ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనేక సౌకర్యాలు కల్పన...



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత స్వర్గీయ మాగంటి సూర్యం కుమారులు వారి తండ్రి లాగానే తమ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ తమ ఔదార్యాన్ని ప్రదర్శిస్తున్నారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ ల్యాబ్, కళాశాల కార్యాలయంలో రూ.1.5 లక్షల వ్యయంతో పిఓపి సీలింగ్ ఏర్పాటు చేశారు. కళాశాల తరగతి గదుల్లో ప్రతి ఏటా కావలసిన విద్యుత్తు ట్యూబ్ లైట్లు 30 ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా కళాశాల ప్రధాన గేటుకు ప్రతి సంవత్సరం పెయింటింగ్ వేపించి సహకరిస్తున్నారు. ఆర్ఓ ప్లాంట్ ను కూడా సొంత నిధులను వెచ్చించి పిల్లల తాగునీటి ఇక్కట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల చైర్మన్ గా ఉన్న దివంగత మాగంటి సూర్యం కుమారులు వారి నాన్న లాగానే తమ కళాశాల పిల్లల సౌకర్యార్థం ఎంతగానో సహకరిస్తున్నారని భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్,ప్రిన్సిపాల్ మాగంటి రమేష్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఖుర్షీద్ అహ్మద్, వర రాజు, లైబ్రేరియన్ పోచాలరావు, లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పై దాడి అమానుషం..

**-మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆర్యవైశ్య మహిళలు ఉండకూడదా..**

**-దాడి చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..**

**-ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ గుప్తా పై రైతులు దాడి చేయడం అమానుష్యమని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు గురువారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉండటం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమాజంలో అన్ని కులాలతో పాటు ఆర్యవైశ్యులు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందన్నారు. కొందరు విషపూరితంగా ఆలోచించి ఆర్యవైశ్యులను రాజకీయాలకు దూరం పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. మార్కెట్లో ఏమైనా సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి గాని ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడటం మంచిది కాదన్నారు. ఆర్యవైశ్య మహిళను అమానుషంగా కొట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామని దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.



# ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలు



భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)- బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడలో నడవాలని, ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంతసేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని,తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని,ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. ఇటువంటి మహనీయు డైన సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని, ఇటువంటి కార్యక్రమం చేయడం అందులో నేను ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ, సహకారాలు అయినా చేయడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా బంజారా నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , ఆర్డిఓ మంగీలాల్, భద్రాచలం మొబైల్ కోర్ట్ జడ్జి బి. శివాజీ ,ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, జిసిసి డిఎం విజయ్ కుమార్, ఏటీడీఓ నర్సింగరావు, డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్. వెంకటేశ్వర్లు, (ఎల్ వి) వి. కృష్ణ నాయక్, బి. బస్సీలాల్, బి. నాగులు, బి. సైదులు, బి. గోవిందు, బి.హరిచంద్ర నాయక్, బిచ్చ నాయక్, బి. నాగేశ్వరావు, బి. శ్వేత, బి. వెంకటేశ్వర్లు నాయక్, బి. వీరన్న, టి.మోహన్ లాల్, బి.తారాచంద్ నాయక్, మదర్‌నాయక్, బి.సీతయ్య ,టి. ప్రసాద్, డి.సైదులు, బి. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

- తహసిల్దార్



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ వాడకాలు, అనర్థాలు గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రత్యేక అధికారి తహసిల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణం కలుషితం కావడంతో పాటు ప్రాణవాయువు కూడా ముప్పు ఏర్పడుతుందని ఆమె అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగ్స్ ప్రత్యామ్నంగా జూట్ సంచులను వినియోగించుకోవాలని, విద్యార్థులు, విద్యావంతులు, గ్రామంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం ప్లాస్టిక్ నిర్మూలిద్దాం అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో పాఠశాల విద్యార్థులతోపాటు వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎంపీటీసీ కమటం నరేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు కొండ బత్తుల ఉపేందర్, గుత్తికొండ పాములు, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, టీజేఎస్ మండల నాయకులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని ప్రఖండ కరకవాగు గ్రామంలోని తుల్జా భవానీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గదిదేశి వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్, జెఎంబి జాతీయ అధ్యక్షులు తేజావత్ రాములు నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ బంజారా లు హిందూ ధర్మం విడిచి వెళ్ళకుండా, హిందూ ధర్మాన్ని రక్షించుకోవడం లోను గోరక్షణ లోను విశేషమైన కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గంగాధర సీత, పాల్వంచ ప్రఖండ కార్యదర్శి భూక్యా మోహన్, ప్రఖండ సంఘటన కార్యదర్శి తోట లక్ష్మి, ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, జెఎంబి రాష్ట్ర కార్యదర్శి కొషోరీ, అచ్చా నాయక్, సాధు సంతులు పాల్గొన్నారు.

## ఏజెన్సీల ద్వారా స్క్రాప్ టెండర్స్ పూర్తి

భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)- సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలంలో పనికిరాని( స్క్రాప్) పాత సామాన్లు సూచించిన రేట్ల ప్రకారము తూకం వేసి తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కమిటీ సభ్యులు సూచించిన మేరకు అమ్మకమునకు ఉంచబడిన పాత సామాన్లు కంప్యూటర్ చైర్స్, ఆఫీస్ జెట్ ప్రింటర్, ప్రింటర్ కం ప్యాక్స్, ట్యూబ్ లైట్ ఫ్రేమ్స్, యుపిఎస్, మానిటర్స్, ప్లాస్టిక్ చైర్స్, ఎగ్జిక్యూటివ్ చైర్స్, ఓల్డ్ వుడెన్ బోర్డ్స్ ,బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్, కంప్యూటర్ కీబోర్డ్స్, క్యాటరేజేస్, కెనాన్ జిరాక్స్ మిషన్, ఆఫీస్ టేబుల్, ఎక్సైడ్ బ్యాటరీ, మౌస్, స్మాల్ యుపిఎస్, రౌటర్ అండ్ అడాప్టర్, ఏసీ డోర్స్, ఐరన్ చైర్స్, సిపి యు ఎస్( ఓన్లీ క్యాబినెట్), సి పి యు ఎస్( విత్ మదర్ బోర్డ్స్ ),స్కానర్స్, నిబంధనలకు లోబడి ధరావతు సొమ్ము ,రూ 10 వేలు చెల్లించి, టెండర్ ఫారం ఖరీదు రూ 1000/-చెల్లించి టెండర్లు దాఖలు చేసిన పదిమంది ఏజెన్సీదారుల సమక్షంలో టెండర్ ప్రక్రియ ప్రారంభించారు. వీటిలో ఇనుము కిలో రూ 55 లు, ప్లాస్టిక్ రూ 25లు ,చెక్క సామానులు రూ 03 ల చొప్పున, ఖమ్మం నకు చెందిన పాషా వేలం పాటలో పైన చూపిన రేట్ల ప్రకారం పాడటం జరిగినందున ఆ సామానులు తూకం వేసి వ్యానులో ఎక్కించుచున్న పాత సామాన్లను ఆయన పరిశీలించారు. వేలం పాటలో చూపిన సామాన్లు తప్ప వేరే ఇతర సామాగ్రిని తీసుకోకూడదని, పాత స్క్రాప్ కు సంబంధించిన సామాన్లు కాక మంచి వస్తువులను తీసుకొని వెళ్ళినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కే శ్రీనివాసరావు.



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - దమ్మపేట తహసీల్దార్ గా కే శ్రీనివాసరావు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఖమ్మం జిల్లాలోని కల్లూరు ఆర్డీవో కార్యాలయంలో డిఎవో గా పనిచేస్తున్న కే శ్రీనివాసరావు కల్లూరు నుండి బదిలీపై వచ్చి దమ్మపేట తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలోనే ఇంతవరకు తహసీల్దార్ గా విధులు నిర్వహించిన మహమ్మద్ ముజాహిద్ బదిలీపై బూర్గంపహాడ్ మండలానికి వెళ్లారు.

## ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు గురువారం గ్రామ పెద్దలు, కుల సంఘమురా సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన కుల సంఘ పూజారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాదములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ శ్రీనివాసరావు, ధారావతు మహేశ్వరరావు, ఆంగోతు సర్వేశ్వరరావు, ఆంగోతు వెంకటేశ్వరరావు, నారాయణ, సొసైటీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య వెళ్లే రామ భక్తులకు ఘనంగా స్వాగత ఏర్పాట్లు

- బిజెపి జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్‌న్యూస్) - అయోధ్య బాల రాముని దర్శించుకునేందుకు కొత్తగూడెం భద్రాచలం రోడ్ నుండి తరలి వెళ్లేందుకు బయలుదేరుతున్న రామ భక్తులకు భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 500 సంవత్సరాలుగా అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో అయోధ్య రామ మందిరం నిర్మాణమైనదన్నారు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ రైల్వే లు సంయుక్తంగా ఆస్థా పేరుతో అయోధ్య రాముని దర్శించుకునేందుకు రామ భక్తుల కొరకు ప్రత్యేకమైన ట్రైన్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కొత్తగూడెం నుండి ట్రైన్ వెళ్లనుందని తెలిపారు. ఈ బాల రాముని దర్శించుకొనేందుకు వెళ్లే రామ భక్తులకు, హిందూ బంధువులు బిజెపి కార్యకర్తలు వివిధ పరివార క్షేత్రాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉదయం 11 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ కు చేరుకొని వారికి స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలపాలని పేర్కొన్నారు.

# కలసి పోరాడుదాం-కార్మిక హక్కులను కాపాడుదాం




–ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటీ ప్రసాద్

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – కలసి పోరాడుదామని, కార్మిక హక్కులను కాపాడుదామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటీ ప్రసాద్ పేర్కొన్నారు.గురువారం కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో ఏర్పాటుచేసిన అకిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో నరాటీ ప్రసాద్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కు పాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాలన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందన్నారు. చిన్న చిన్న పట్టణాల్లో గ్రామాల్లో కార్పొరేట్ వ్యాపారాల వల్ల చిన్న ,సన్న, వ్యాపారస్తులు ఎంతో నష్టపోతున్నారన్నారు. నల్లచట్టాలను తీసుకువచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని, లౌకిక వాదం గల భారతదేశంలో కుల ,మత మధ్య విధ్వంశాలు సృష్టిస్తుందనిన్నారు. ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా చరమగీతం పాడాలని ఆయన కోరారు. సంఘటిత,అసంఘటిత కార్మికుల పట్ల నిరంకుశ ధోరణి వహిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అందవలసిన ఫలాలను సైతం సరైన సమయంలో అందజేయక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.ఈ నెల 16న తలపెట్టిన బందును జయప్రదం చేసి కార్మిక వర్గాల శక్తి సామర్థ్యాలను కేంద్ర ప్రభుత్వానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశ రాజధాని లో రోడ్ల దిగ్బంధన లాంటి చర్యలతో కార్మికుల ఉద్యమాలను అణగదొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కార్మిక వర్గానికి ద్రోహం చేసే ఈ ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలని, ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని కోరారు. దళిత గిరిజన మైనారిటీ మహిళలపై దాడులను ప్రజలందరికీ గృహవసతి కల్పిస్తూ ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి పట్టాలివ్వాలని కోరారు. దేశంలోని నిరుపేద వర్గానికి సరైన పౌష్టికాహారం అందక అనేక రోగాల బారిన పడుతున్నారని, శాస్త్రీయంగా నిర్ణయించిన కనీసం మద్దతు ధరలకంటే తక్కువకు అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం రైతులకు నాలుగు లక్షల కోట్లు నష్టం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏటిసి జిల్లా కార్యదర్శి గిద్దాడ నగేష్, జలాల్ పాషా,నాయకులు ,వీరన్న , రమేష్, నాగభూషణం, గోడ రమేష్, మల్లికార్జునరావు, వీరాస్వామి, విశ్వనాథం, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



**సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సీనియర్ న్యాయవాది జీవికే మనోహర్ అన్నారు. రామవరంలోని సాధన గ్రౌండ్‌లో రాజేందర్ సేవా సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న ప్రవీణ్ మేమోరియర్ ఆర్జేయం కప్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన వారు మరింత పట్టుదలతో అడి గెలుపు కోసం పోరాడాలన్నారు.మొదటి మ్యాచ్ పోలీసు వారియర్స్ జట్టు పాల్వంచ వెంగళరావు కాలనీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా పోలీస్ వారియర్స్ జట్టు గెలుపొందారు.తర్వాత జరిగిన రెల్లి రాయల్స్, చంద్రుగొండ సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో రెల్లి రాయల్స్ జట్టు గెలుపొందింది.అంతకంటే ముందు నిర్వాహకుల కోరిక మేరకు కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షులు యెర్రా కామేష్, సాయి, శరత్, నున్న శివ, జేమ్స్, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర లో బీజేపి జిల్లా నాయకులు.

**–విశ్వకర్మ యోజన పథకం చేతి వృత్తుల వారికి చేయూత**

**–బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్**





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాను సారం గావ్ చలో అభియాన్ పల్లెనిద్ర లో భాగంగా ఆళ్లపల్లి మండలం ఇప్పనపల్లి, తీగలంచ, తదితర గ్రామాలలో బిజెపి జిల్లా నాయకులు, విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటీ మెంబర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ముఖ్యదిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది అనంతరం గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము చేతి వృత్తులు, కులవృత్తులను ప్రోత్సహిస్తూ పిఎం విశ్వకర్మ యోజన పదకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా కుల వృత్తులకు చేతి వృత్తుల వారు వారి నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవడమే కాకుండా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి చక్కటి అవకాశాన్ని విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూపకల్పన చేసారన్నారు. అంతేకాకుండా బీజేపి ప్రభుత్వం బీసి,ఎస్సి,ఎస్టి,ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా మేలు చేసిందన్నారు ప్రధాని నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలు దేవదూతగా కీర్తిస్తున్నాయని ఆయన కొనియాడారు. మరో మారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని తద్వారా ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సిరినోముల వజ్రేశ్వరరావు, కంకటి ఐలయ్య, మధుసూదనా చారి, పూనెం వెంకటేష్, అబ్బు శ్రీనివాస్, నరెడ్ల సర్వేశ్వరరావు, లక్ష్మయ్య, వెంకయ్య, చంద్రకళ, నరసమ్మ, రాధమ్మ, అబ్బయ్య, రామారావు, నాగేశ్వరరావు, రామయ్య, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పాల్వంచ మండలానికి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచుమును ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్, పాల్వంచ కిసాన్ సెల్లు అధ్యక్షులు మెంటం రాము, పాల్వంచ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, కాంగ్రెస్ నాయకులు ఇమ్మానియేల్, తెల్లం మల్లేష్, శ్రీలత రెడ్డి, ఎంపిటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

**– ఏరియా జీ ఎం జాన్ ఆనంద్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సద్గురు సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరోగ్య దైవమని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు.సంత్ సేవలాల్ జయంతి సందర్భంగా ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ ను బంజారాలు ఆరాధ్య దైవంగా కొలుస్తారని, వారు హిందూ ధర్మ గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడిగా భావిస్తారని, సేవలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, చిన్ని ప్రసాద్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి జే. వెంకటేశ్వర్లు, గిరిజన ఉద్యోగులు దరియా సింగ్,లచ్చిరాం, రవి, రాములు మరి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# బంద్ ను విజయవంతం చేయండి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – కేంద్ర ప్రభుత్వం అమలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం తలపెట్టిన భారత్ గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం షాపు యజమానులు, పలు కార్మిక సంఘాల నాయకులు, రైతు సంఘాలు, విద్యా సంస్థలకు అఖిలపక్ష నాయకులు కరపత్రాలను అందజేసి బంద్ కు సహకరించాలని కోరారు. అనంతరం సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని జానకిపురం గ్రామంలో నిర్వహించి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ పరిపాలనలో పేదవారు మరింత పేదవారిగా కార్పొరేట్ శక్తులు అంతర్జాతీయ సంపన్నులుగా మార్చే విధానం అవలంబించిందని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందన్నారు రైతులకు ఎంఎస్పి అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను శత్రుదేశాలపై దాడులు చేస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగే భారత్ బంద్ బందులో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఉమర్, సిపిఎం మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, నాయకులు నూనె కోటయ్య, వెంకన్న, మడకం జోగా, బాబురావు, గంగ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే అఖిలపక్షం బందుకు కలిసి రావాలి

**– సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు**




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు, రైతులపై శ్రామికులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి వ్యతిరేకంగా అఖిలపక్షల ఆధ్వర్యంలో నేడు నిర్వహించే భారత్ బందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేపడుతున్న రైతులపై అక్రమంగా లాఠీ చార్జీలను చేసి రైతుల పాలిట శాపంగా మారిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపే దిశగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని శుక్రవారం జరిగే గ్రామీణ బందుకు రైతులు, కార్మికులు కర్షకులు ప్రజలు మద్దతు పలకాలని కోరారు.

## ఇల్లు దగ్ధమైన బాధితులను ఆదుకున్న ఎమ్మెల్యే జారే అభిమానులు

**–ఆర్థిక సహాయం అందజేత**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని కొత్త చీపురు గూడెంలో ప్రమాదవశాత్తు బుధవారం ఇల్లు దగ్ధమవడంతో రోడ్డును పడ్డ బాధిత కుటుంబానికి అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అనుచరులు పర్వతనేని ప్రసాద్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ అందించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి త్వరలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ షేక్ పాషా,శ్రీను, కొండా తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు బిఆర్ఎస్ కు రాజీనామా

**–మాతృ సంస్థ కాంగ్రెస్ లో చేరికకు సిద్ధం**

**– కాంగ్రెస్ వైపు చూస్తున్న మరి కొంతమంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు**



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– టిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు, మూడోవ వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు సిద్ధమయ్యారు. ఈ నేపధ్యంలో నాగేశ్వరరావు తన రాజీనామా లేఖను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ కు సమర్పించారు. అయితే పార్టీ కార్యక్రమాలలో తిరగడానికి తన ఆరోగ్యం సహకరించడం లేదని, అందుకోసమే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికల నాటి నుండి పార్టీలో సరియైన నాయకత్వం లేనందున రాజీనామాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన కొందరు కౌన్సిలర్లు సైతం కాంగ్రెస్ లో చేరడానికి ప్రయత్నాలు జరుపుతున్నారు. ఇప్పటికే వైస్ చైర్మన్ జానీ పాష ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

### సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త

**– రమేష్ కుమార్ మక్కడ్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రాంగణంలోని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ హాల్ లో సంత్ గురువు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని, లంబాడీలు తండాల స్థిర నివాస ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి అని, అహింసా మార్గం బోధించారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎన్నో హిత బోధలు చేశారని లంబాడీలు అధ్య దైవంగా సేవాలాల్ మహారాజ్ నీ కొలుస్తారని, నేటికీ గిరిజన లంబాడీలు వారిని స్మరించుకోవడం ఆయన గొప్పతనాన్ని సూచిస్తుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రెటరీ రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, న్యాయవాదులు రవి కుమార్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, ప్రసాద్, లావుడ్య రమేష్ నాయక్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె కు యుఎస్‌పిసి మద్దతు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో యుఎస్‌పిసి మండల స్టీరింగ్ కమిటి నాయకులు టిపిటిఎఫ్ ఉపాధ్యక్షులు జోగా రాంబాబు,టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, ఇస్లావత్ హత్తిరాం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతుధర చట్టం చేయాలని, విద్యుత్తు చట్ట సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వరంగసంస్థల ప్రైవే టీ కరణఅమ్మకాన్ని నిలిపి వేయాలంటూ ఈ నెల 16న కేంద్ర కార్మిక, రైతు వ్యవసాయసంఘాలు నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యు ఎస్ పి సి )సంపూర్ణ మద్దతుప్రకటించిందని వారు తెలిపారు.కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు,సాధారణ ప్రజల తో పాటు మధ్యతరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వప్రాయో జిత పథకాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కనీసవేత నాల్లే వని, ఉద్యోగభద్రత లేదు,ఏండ్ల తరబడి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతి లో కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గత పదేండ్ల లో ఆదాయ పన్ను సవరించలేదని,రాయితీ మొత్తాన్ని పెంచలేదని, అన్ని వస్తువుల పై జీఎస్టీని వసూలు చేస్తూ వేతన జీవులపైఆదాయ పన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలను కల్పించిందని రైతు కార్మికుల సమస్యలతో పాటు ఆదాయపన్ను స్లాబులను సవరించాలని,రాయితీ పరి మితి ని పెంచాలని,సిపిఎస్,పి ఎఫ్ ఆర్డీ ఏ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి డిమాండ్ చేశారు. ఎన్ఈపి.2020ని ఉపసంహరించు కోవాలని కోరారు.సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా శుక్రవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై , భోజనవిరామసమయం లో నిరసన ప్రదర్శన లు నిర్వహించాలని ఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు.

## జూనియర్ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా జూనియర్ కళాశాల ఏర్పాటుకు పలువురు నాయకులు ఎన్నో విధాలుగా ప్రయత్నించిన ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని మండలంలో ఉన్న విద్యార్థులు చదువులు కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారే వ్యవసాయ శాఖ, చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావును, రెవిన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు, పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీ గారపాటి రేణుక చౌదరి, తదితరులు ఉన్నారు.



# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు




**-చెకోపోస్టుల వద్ద 24 గంటలు వాహనాలు తనిఖీలు చేపట్టాలి**
**-సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేవించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవిన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, టిఎసీయండిసి, రవాణా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో ఇసుక మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు తనిఖీ చేపట్టేందుకు అంతరాష్ట్ర చెకోపోస్టుల వద్ద 24 గంటలు వాహనాలు తనిఖీలు చేపట్టాలని చెప్పారు. మణుగూరు, పినపాక మండలాల్లో వాహనాలు తనిఖీలు చేపట్టేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అనుమతి ఉన్న



ఇసుక రీచ్ల నుండి మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని, అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుక తీస్తే కఠిన చర్యలు చేపట్టాలని మైనింగ్, టిఎస్యండిసి, రెవిన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా, పరితికి మించి అదనపు లోడ్తో రవాణా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయాలని చెప్పారు. పోలీస్, మైనింగ్, రెవిన్యూ అధికారులతో తనిఖీలు నిర్వహణకు టీములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వాహనాలు తనిఖీలు చేసేందుకు రూటు మ్యాపులు తయారు చేయడంతో పాటు రూటు టీములు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. అక్రమ రవాణా, అధికలోడు వాహనాలను పట్టుకుంటే అట్టి సమాచారాన్ని మైనింగ్ అధికారులకు అందచేయాలని చెప్పారు. రాత్రి సమయాల్లో రవాణా చేసే అవకాశాలు ఉంటాయని, అందువల్ల నిరంతరాయంగా పటిష్ట తనిఖీలు జరగాలని చెప్పారు. ఒక్క వాహనం కూడా చెక్ పోస్టు దాటి వెళ్లడానికి వీల్లేదని. అలా వెళ్లిన పక్షంలో సంబంధిత సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతరాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. చెకోపోస్టులు వద్ద తనిఖీలు చేపట్టేందుకు రెవిన్యూ, మైనింగ్, పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన టీములు సిబ్బంది జాబితా అందచేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలను ఎంతమాత్రం సహించొద్దని కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతిచ్చిన రీచ్లు, స్టాకు పాయింట్లు నుండి మాత్రమే ఇసుక తరలించడానికి అనుమతి ఉందని ఆయా ప్రాంతాల్లో పటిష్ట పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అనుమతి లేని రీచ్ల నుండి ఇసుక తరలిస్తే అట్టి వాహనాలను సీజ్ చేయాలని చెప్పారు. ఇసుక రవాణా చేయు వాహనాల బిల్లులను తనిఖీ చేయాలని చెప్పారు. జిల్లాలో ఇసుక పుష్కలంగా ఉందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అనుమతు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్డిఓ విద్యాచందన, ఎఎస్పి పరితోష్ పంకజ్, రవాణ అధికారి వేణు, మైనింగ్ ఏడి జైసింగ్, టిఎస్ యండిసి పిఓ శ్రీనివాస్, సర్వే ఏడి కుసుమకుమారి, డిఎస్పీలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రేరేపిత ఒక్క రోజు టోకెన్ సమ్మెను వ్యతిరేకించండి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -రాజకీయ ప్రేరేపిత ఒక్క రోజు టోకెన్ సమ్మెను వ్యతిరేకించాలని ఎస్ సిఎం కేఎస్ -బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టీ ఎస్. పవన్ కుమార్ అన్నారు. కొత్తగూడెం బిఎంఎస్ భవన్ లో మొగిలిపాక రవి అధ్యక్షతన జరిగిన కొత్తగూడెం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పవన్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 16వ తేదీన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి, ఈ సమ్మె డిమాండ్లలో సింగరేణి కార్మికులకు గాని వాళ్ళ హక్కులను కాపాడే విధంగా ఏమీ లేవు కావాలని రాజకీయ ప్రేరేపితంగా వాళ్ల సంఘాల ఉనికి కోసం, ఉనికిని కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మీద వ్యతిరేకతతో రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి చేస్తున్న సమ్మెగా బిఎంఎస్ భావిస్తుందన్నారు. కావున కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం లేదని తెలియజేసారు. ఈ సమ్మెలో పేర్కొన్న డిమాండ్లు సింగరేణి యాజమాన్యం పరిధిలో కూడా లేవని పేర్కొన్నారు. కాబట్టి ఈ సమ్మె చేస్తే కార్మికులు వేతనాలు నష్టపోవడం తప్ప లాభం లేదని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరము, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి , ఓవర్ బర్డెన్ తొలగింపులో సింగరేణి కొంత వెనకబడి ఉన్నది. ఈ సమయంలో, లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధించుటకు మన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలిపారు. కావున కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులతో సహా 16వ తేదీన జరిగే టోకెన్ సమ్మెలో పాల్గొనకుండా యధావిధిగా తమ విధులకు హాజరు కావలసిందిగా బిఎంఎస్ తరఫున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు సంగం చందర్, వివిన్ మూర్తి, కాదశి కుమార్ స్వామి, కే శ్రీనివాస్, ఎం నర్సింగ రావు , కే రాజమొగిలి, ఉమామహేశ్వరావు, పిట్ సెక్రెటరీస్ పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మారుమూల గిరిజన గ్రామాలకు త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి మిని సమావేశపు హాలులో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, జిల్లా అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లాస్థాయి ఆర్ఎస్ఆర్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో మారుమూల గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు సోలార్ ద్వారా పంపుసెట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామంలో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరావు, ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవం



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవ వేడుకలు పాల్వంచలో ఉన్న స్థానిక బంజారా భవన్లో బంజారా భవన్ కమిటీ ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో.. ప్రముఖులు చాలామంది పాల్గొని భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జై సేవాలాల్ జై సేవాలాల్ అంటూ బంజారా నాయకులు జాతి అవునత్యాన్ని ఐక్యతని చాటడం జరిగింది. బంజారా జాతి వేషం భాష ఐక్యతగా ఉండి బంజారాలో స్థిర నివాసం ఏర్పరచుకోవాలని పోరాటం చేసిన బంజారా దైవం సేవాలాల్ మారాజుని అందరూ కొనియాడి, చాలా ఆనందంగా ఆ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు మాట్లాడుతూ తమ దైవం శ్రీ సంత్ సేవాలాల్ పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడానికి అందరూ హర్షిస్తూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. కావున బంజారాల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బంజారా భవన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య చందు నాయక్, అధ్యక్షులు బానోత్ బాలు నాయక్ ప్రధాన కార్యదర్శి కోర్ర రాములు, భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ ఏవో గన్యా నాయక్,టీ ఎస్ జన్కో తరఫున ఉద్యోగ సంఘ నాయకులు బానోత్ ఈశ్వర్ నాయక్, డిఈ భూక్యా మంగీలాల్,సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు బాబు నాయక్, సక్రం నాయక్, బోడ బన్సీలాల్, ధర్మంసోత్ ఉపేందర్, భాజపా నుండి భూక్యా రవినాయక్, నూణావత్ భద్రు, టీచర్ సంఘం నుండి బానోత్ రాములు,నాయక్ పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -మండలంలోని బస్టాండ్ సెంటర్లో సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు భూక్య లాలు ఆధ్వరంలో బంజారా నాయకులు పెద్దలు పాల్గొని సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్య లాలు మాట్లాడుతూ నేటి యువతరం సంత్ సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ రామ, మూడు సంజయ్ నాయక్, తేజావత్ రవి నాయక్, భూక్యా బాలకృష్ణ నాయక్, బానోత్ కృష్ణ నాయక్ ,ఇస్లావత్ దేవ్ సింగ్ ,భానోత్ రవి, ఇస్లావత్ సాయి తేజావత్ దేవ్ సింగ్, బానోత్ శంకర్, బాలాజీ, బానోతు నాగేశ్వరరావు ,బానోతు రవీందర్, మంగీలాల్, మాలోత్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషం

**- బిఎస్పి జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం, జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసుకుంటున్న క్రిస్టియన్ మైనారిటీలపై దాడికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ... జన్వాడలో బిజెపి, ఆర్ఎస్ఎస్ గుండాలు, మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా, అమానుషంగా మెథడిస్ట్ చర్చిలోకి చొరబడి విచక్షణా రహితంగా ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి 50 మందికి పైగా గాయపరచడం అత్యంత దుర్మార్గపు చర్య అని అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి.. పైన పటారం లోన లోటారం అన్నట్టుగా దానిమాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ గుండాలతో కలసి ఈ దుశ్చర్యకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ఆర్ఎస్ఎస్ తో పాటు ఆధిపత్య పార్టీలకు సంబంధించిన నాయకులు అహంకారంతో దళిత క్రైస్తవులను కొట్టి గాయపరచడమే కాకుండా హతమార్చాలని ప్రయత్నించారని దుయ్యబట్టారు. ఈ దాడిలో 50 మందికి పైగా గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. రాష్ట్ర రాజధానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఈ దుశ్చర్య జరిగిందంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, బహుజనుల శ్రేయోభిలాషి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెళుతున్న



క్రమంలో మార్గమధ్యంలోనే అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్న బిఎస్పి మినహా, ఇప్పటివరకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ దాడి గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నటువంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. దాడిలో పాల్గొన్న దుండగులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ బాధితులకు అండగా ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపట్టడానికైనా వెనకాడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం పుల్లయ్య, నారపోగు ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్, బి ఉపేందర్, పల్లెపోగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, నాయకులు దారెల్లి రమేష్, షేక్ అఫ్జల్, వంశీ, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, రాజీవ్, బొడ్డు బాబురావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గ్రామంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 15)భారతదేశ రాజధాని డిల్లీ సరిహద్దులలో రైతులపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిర్భంధాన్ని నిరసిస్తూ గురువారం రారేపల్లి ప్రధాని మోడి దిష్టి బొమ్మను దహనం చేశారు.అఖిల పక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు వై.ప్రకాశ్లు మాట్లాడుతూ.. రైతాంగానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయక పోగా వ్యవసాయ రంగాన్ని విచ్చిన్నం చేసి కార్పొరేట్ శక్తుల చేతిలో పెట్టాలని చూస్తుందన్నారు.రైతుల ఛలో డిల్లీ కార్యక్రమంపై టియర్ గ్యాస్,రబ్బర్ బుల్లెట్ల తో కాల్పులు జరపటం అవివేకమన్నారు.దేశ ప్రజలకు మోడికి తగిన బుద్ది చెప్పే రోజులు వచ్చాయన్నాయరు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తలారి దేవప్రకాశ్,సీపీఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి, మాస్లైన్ నాయకులు గుగులోత్ తేజా, పులకాని సత్తిరెడ్డి.సీఐటీయు నాయకులు ఆరెల్లి శ్రీరాములు,దిండు లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయండి

**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఈనెల 16న జరిగే పరిశ్రామిక బంధు. గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని గురువారము అఖిలభారత రైతు కూలీ సంఘం వైరా లో భారత్ పరిశ్రమ యొక్క బంధు గ్రామీణ బంధు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. బందు ను ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలలో పది సంవత్సరాల కాలవలో రైతాంగం. కార్మిక వర్గం. నిరుద్యోగం పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదని నల్లధనాన్ని వెలికి తీసి ప్రజలకు బ్యాంకుల్లో ప్రతి మనిషికి 15 లక్షలు రూపాయలు ఇస్తానని దేశవ్యాప్తంగా బ్యాంకు ఎకౌంట్లు మీరు ఓపెన్ చేసుకోండి అని ప్రజలకి వాగ్దానం ఇచ్చి అమలు చేయలేదని కోరారు కార్మిక కర్షక నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశపరిచారని కోరారు. ఢిల్లీలో రైతాంగం మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రెండు సంవత్సరాలు సమ్మెచేశారని ఆ సమ్మెలో 750 మంది రైతాంగం చనిపోతే కనీసం ఎక్స్గ్రేషియా ప్రకటించలేదని. పరమర్శించలేదని విమర్శించారు ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను ఉపసరించుకుంటున్నాను అని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని మళ్లీ అమ లు కోసం రైతాంగం 200 రైతు సంఘాల ఆధ్వర్యంలోఢిల్లీకి బయలుదేరారని రైతాంగ ఉద్యమాల్ని అనిచి వేయాలని ఢిల్లీ చుట్టూ 15 జిల్లాలలో144 సెక్షన్ పెట్టిమళ్లీ కేంద్ర ప్రభుత్వం రైతుల పైన లాటి చార్జీలు అనేక కేంద్ర బలగాలు పోలీసులు తోటి రైతాంగ ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినాక అనేక ప్రభుత్వ రంగాల్లో ఉన్న పరిశ్రమల్ని కరెంటు ని బొగ్గు గనుల్ని బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి రంగాన్ని అడవుల్ని అనేక రంగాలని పెట్టుబడిదారులకి పరిశ్రమహేతులకు ధారధాస్తు చేస్తున్నదని దేశంలో కార్మిక వర్గానికి 40 రకాల హక్కులు ఉండేవని అవన్నీ తొలగించి నాలుగు కోళ్లుగా కుదించి ఈరోజు కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అందుకనే దేశవ్యాప్తంగా




పరిశ్రమ యొక్క బంధు గ్రామీణ బందును జయప్రదం చేయాలని రైతాంగాన్ని కార్యకవర్గాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పఠాన్ ఖాసిం ఖాన్. అరుణోదయ జిల్లా అధ్యక్షుడు భానోత్ కిషన్. డివిజన్ నాయకులు బంటు లచ్చన్న. ఇస్లావత్ కృష్ణ. ఆంగో తూ భాష భూక్య శంకర్. గూగుల్ తు దసురు చల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఉద్యోగాల్లో మెరిసిన మేరీ



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** ఇటీవల ప్రకటించిన గురుకుల ఉద్యోగ పరీక్షల్లో ఏన్కూరు కు చెందిన బట్టు రుతుమేరి విశేష ప్రతిభ కనిపించి పిజిటి ఇంగ్లీష్ ఉద్యోగాన్ని సాధించింది. ఈ మేరకు గురువారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి, పేదరికాన్ని అధిగమించింది. తల్లి, భర్త ప్రోత్సాహంతో మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగాన్ని సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించాలనే బలమైన కోరిక ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు.

# రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్న లింక్ వర్కర్ సౌజన్య

**రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు**

**వైఆర్జి కేర్ ఎల్హెచ్డబ్ల్యూఎస్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంహో**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** వై ఆర్ జి కేర్ లింకు వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలోని చెరువుమాదారం గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. పల్లె దవాఖాన వైద్య శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ నిరోషా వైద్య సేవలు అందించగా,లింక్ వర్కర్ కే సౌజన్య రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ నిరోషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకుని తమ వ్యక్తిగత ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. తద్వారా వారి యొక్క రుగ్మతుల స్థాయిలను బట్టి అవసరమైన మందుల ద్వారా సుఖ వ్యాధులు,క్షయ వంటి ఇతర జబ్బులను తగ్గించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.నేటి ఆధునిక జీవనశైలిలో ప్రజలు తమ కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం ఉరుకుల పరుగులతో వివిధ ఉపాధి, ఉద్యోగ, ఇతర కూలి పనులకు వెళుతున్నారన్నారు.ఈ నేపథ్యంలో తమకున్న అనారోగ్య సమస్యల పట్ల కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారా సమస్య తీవ్రమవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.తమ అనారోగ్య సమస్యలను ముందస్తుగా రక్త పరీక్షల ద్వారా తెలుసుకోవడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ కె సౌజన్య,ఏఎన్ఎంలు జ్యోతి,శ్రీదేవి,ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు టికెట్ అన్ని పార్టీలు బీసీలకు కేటాయించాలి

**పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బి.సిలకు కేటాయించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిండి ప్రోలు రామమూర్తి డిమాండ్ చేశారు.గురువారం ఖమ్మం జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిండిప్రోలు రామమూర్తి పాల్గొని మాట్లాడుతూ, జనాభాలో శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో వాటా లేదని, ఖమ్మం జిల్లా నుంచి ఒక ఎమ్మెల్యే కూడా బీసీలు లేరని బీసీల ఓట్లు కావాలి గాని ఎమ్మెల్యేలు కావద్దా అని ప్రశ్నించారు .ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీలను గుర్తించి ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని కోరారు. బీసీలకు చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఖమ్మం జిల్లాలో ఒక ఎమ్మెల్యే లేరని అన్ని పార్టీలు కూడా ఆలోచించి బీసీలకు ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని సామాజిక న్యాయం చేసినట్టు అవుతుంది లేకపోతే రాబోయే రోజుల్లో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు.బీసీలు ఓట్లు వేసే యంత్రాలు కాదు అని, రాజ్యాధికారంలో మా వాటా మాకు కావాలని,మేమెంతో మాకు అంత అని పేర్కొన్నారు. కేంద్రంలో మా హక్కుల కోసం పోరాటానికి పార్లమెంటులో మా ఎంపీ ఉంటే మా జిల్లా సమస్యలు మా సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతారన్నారు.బీసీలకు ప్రాతినిధ్యం లేకపోతే ఎలా సామాజిక న్యాయం అవుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యసభ సభ్యులుగా అనిల్ యాదవ్ బీసీ కి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కు చెందిన వద్దిరాజు రవిచంద్ర కి మరొక్కసారి రాజ్యసభ సభ్యులుగా అవకాశమిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేస్తామని మాటిచ్చారని,వెంటనే కుల గణన చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన బిసి డిమాండ్స్ ను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగరామాచారి మాట్లాడుతూ ఏ పార్టీ అయితే బీసీలకు టికెట్ ఇస్తుందో వారిని గెలిపించుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ రాష్ట్ర కార్యదర్శి అన సూరి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి రాపోలు రాంబాబు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ మధిర డివిజన్ అధ్యక్షులు మొరం పాపారావు తదితరులు పాల్గొన్నారు

# వద్దిరాజు ఎంపిక పట్ల హర్షం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)....** వద్దిరాజు రవిచంద్ర మరో సారి రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక పట్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు.బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎంతో నమ్మకమైన వద్దిరాజు రవిచంద్ర గత రెండురోజుల వరకు రాజ్యసభ సభ్యులు గా కొనసాగారు.ఖాళీయిన స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రేణుక చౌదరి,అనిల్ కుమార్ యాదవ్ ఎంపిక చేయటంతో,బి ఆర్ ఎస్ పార్టీ తరుపున వద్దిరాజు రవిచంద్రను మరో సారి ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు దేరంగుల.బ్రహ్మ%శీ%,పార్టీ కార్యకర్త బండారు.నాగరాజు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఎంపిక చేసిన కేసీఆర్, కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# సఖి జాతీయ మహిళా మండలి సమావేశం ఖమ్మం జిల్లాలోని 52 వ డివిజన్ లో ఘనంగా జరిగింది

**నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జిల్లాలోని 52 వ డివిజన్‌లో నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ లో ఏముల సీతక్క అధ్యక్షతన సఖి జాతీయ మహిళా మండలి సమావేశం జరిగినది . ఈ సమావేశానికి 100మంది మహిళలు హాజరు కావడం జరిగినది . ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ అండ్ ఫౌండర్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ సఖి జాతీయ మహిళా మండలి నిరుపేద కుటుంబాలను ఆదుకుంటుందని , విద్యా , వైద్య , ఆరోగ్య , ఉపాధి కల్పన దిశగా సేవా కార్యక్రమాలు చేస్తున్నదని , అనాధ శరణాలయ ములలో , వృద్ధ ఆశ్రమాలలో నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్నదని నరాల సత్యనారాయణ తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మంచి కంటి నాగమణి , నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి , నేషనల్ ట్రెజర ర్ రాయల సంధ్య , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోయ శ్రీలత , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాయల కృష్ణవేణి , నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణ పు సునీత , నేషనల్ కోకన్వీనర్ గిరిజా , నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సితక్క , నేషనల్ కో కన్వీనర్ కొలి పాక నాగమణి , నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ అడపా శ్రావణి , జిల్లా ప్రెసిడెంట్ ప్రీతి , జిల్లా కోఆర్డినేటర్ దిరిశాల ఉమా , నేషనల్ కమిటి మెంబర్ కోటి , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దీప్తి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు నాగమని, దొబ్బల విజయ , నేషనల్ ప్రోగ్రామింగ్ ఆర్గనై జింగ్ సెక్రటరీ కనకబండి విజయలక్ష్మి , నేషనల్ మీడియా కన్వీనర్ పావని 52వ డివిజన్ మహిళా సోదరీమణులు పాల్గొన్నారు .



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని చిరునోముల ఉన్నత పాఠశాలను గురువారం ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల లోని ఆవరణను ,తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన సదుపాయాలన్ని పాఠశాలలో ఉన్నాయా? లేవా? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలను పొందాలన్నారు. ఆయన వెంట మధిర ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీను, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ తదితరులు వున్నారు.

# వద్దిరాజు రవిచంద్రకు ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** రాజ్యసభ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వద్దిరాజు రవిచంద్ర కు పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అభినందనలు తెలిపి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు నామ గురువారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. వద్దిరాజు రవిచంద్రకు రెండోసారి అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నామ కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన ప్రజా సమస్యలపై తన వాణిని బలంగా వినిపించడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో ఆయనకు కేసీఆర్ మరోసారి పెద్దల సభకు అవకాశం కల్పించి, బీఫామ్ కూడా ఇచ్చారని నామ పేర్కొన్నారు.భవిష్యత్ లో రాజ్యసభ లో మరింత చైతన్యంతో రాష్ట్ర సమస్యలపై మరింతగా తన గళాన్ని వినిపించాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షి%శీ%చారు.కేసీఆర్ నాయకత్వంలో అందరం సమైఖ్య%శీ%గా పని చేసి, బీఆర్ ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు అవిశ్రాంతంగా పని చేస్తామని నామ స్పష్టం చేశారు.

# సంస్కృతిని కాపాడుతూ అభివృద్ధి చెందాలి

## చీమ్నాతండాలో అన్నదానం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 15)సంస్కృతి,సాంప్రదయాలతోనే మానవ విలువలు పెరుగుతాయనివాటిని కాపాడుతూ అభివృద్ధి జరగాలని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. గురువారం కారేపల్లిలో లంబాడి సంక్షేమ సంస్కృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎస్సై రామారావు మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయలను కాపాడుతూనే అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.బంజారాసంస్కృతి సాంప్రదయాలను భావి తరాలకు పరిచయం చేయాలని దానికి ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలని కోరారు. సంత్ సేవాలాల్ బంజారా జాతిని మేలుకొల్పి చైతన్య స్ఫూర్తిని నింపారని కొనియాడారు. సేవాలాల్ లాంటి మహాపురుషుల మూలంగానే మనుగడసాధించగల్గుతున్నామన్నారు. అంతకు ముందు బోగ్ బండారో కార్యక్రమాన్ని బంజారా పెద్దల సమక్షంలో నిర్వహించారు.చీమ్నాతండాలో అన్నదానం చీమ్నాతండాలో మాజీ రైతు బంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని జరిపారు. బోగ్ బండారో నిర్వహించి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,ఎంపీటీసీ దారావత్ పాంధ్యానాయక్,వైద్యాధికారి డాక్టర్ శ్రేష్ఠ, సీహెచ్‌వో భద్రయ్య, ల్కెవ్ జిల్లా ఇంచార్జీ బానోత్ బాలు,కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా నాయకులు వాంకుడోత్ గోపాల్,లంబాడి సంక్షేమ సంస్కృతి పరిరక్షణ సమితి నాయకులు కేలోత్ రాములు,హేమ్లా, కేలోత్ నరేష్,వీరునాయక్,రవి,పెద్దలు అజ్మీర బిచ్చానాయక్,తేజావత్ బాబురావు, రాజేందర్,బాదావత్ అనితాబాయి,గుగులోత్ విజయబాయి,





గుగులోత్ నాగేశ్వరరావు,భారతి, నందరామ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయండి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం**

**"మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దాం**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :** ముదిగొండ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఎమ్.ఉమా శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ మతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన కార్మికుల రైతాంగ ప్రజల సమస్యలు పరిష్కరించకపోగా భారత్ వెలిగిపోతోంది అచ్చ దిన్ ఆయే గ విశ్వగురు ఆత్మ నిర్భర్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు చేస్తూ ఏమీ వరగబెట్టలేదు అని అన్నారు బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు విదేశాలలో ఉన్న నల్లధనం తీసుకొచ్చి ఒక్కొక్కరి ఎకౌంట్లో 15 లక్షలు వేస్తా అని చెప్పిన నరేంద్ర మోడీ ఢిల్లీలో రైతులపై ట్రియర్ గ్యాస్ ప్రదర్శించడం దుర్మార్గమని అన్నారు రైతు లేనిదే ఈ దేశం లేదని చెప్పే న నువ్వే ఈరోజు రైతులపై ఈ దుర్మార్గం ఏంటని నిలదీశారు. రేపు( శుక్రవారం) జరగబోయే గ్రామీణ భారత బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి. శీలం సుదర్శన్. ఐ వెంకన్న. గొర్రెపాటి రమేష్. యమ్.రామస్వామి. బేతంపూడి నాగరాజు. మహంకాళి ఉప్పలయ్య. శ్రీకాంత్. పోకల వెంకన్న. అబ్దుల్ రహీం. తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు సీనియర్ నాయకులు కేకేతో భేటీ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా, ఇందుకు తన వంతు సహకారం అందించిన కేకేను రవిచంద్ర కలిసి పుష్పగుచ్ఛమిచ్చి ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ మహానగర మొదటి మహిళ (మేయర్) గద్వాల విజయలక్ష్మి కి తాజా పండ్లతో కూడిన బుట్టను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట వారి సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, అనుచరులు జెన్నాయికోడే జగన్మోహన్, నానబాల హరీష్,భానుప్రతాప్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొక్కా రోహిత్ రెడ్డి, నవీన్ కుమార్, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని ఎస్.ఆర్ అండ్ బిజి.ఎన్.ఆర్ కళాశాలలో ఎస్సీ , ఎస్టీ , బిసి , మైనార్టీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . తోలుతూ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు . ముఖ్యఅతిథిగా కళాశాల హెచ్.ఓ.డి జె.రమేష్ పాల్గొన్నారు . సేవాలాల్ మహారాజ్ గిరిజన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు . లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ బద్రు నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజు జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి గిరిజన సమాజానికి వారి జీవిత చరిత్రను తెలియజేయడమే వారికి అర్పించే నిజమైన నివాళులు అన్నారు . ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రొఫెసర్ సాంబశివరావు , పి ఆర్ దేవి , నరేంద్ర , బట్టు రాజేంద్ర , ఉపేంద్ర భాయి , పుల్లూరి నాగయ్య , జంగిపల్లి రవి , రవీంద్ర నాయక్ , మహేంద్ర నాయక్ , సురభి నాయక్ , రమేష్ నాయక్ , వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , మనీ , నాగలక్ష్మి , రమ్య తదితరులు పాల్గొన్నారు